

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# విధి నిర్వహణతో పాటు ఆరోగ్యానికి ప్రాధాన్యత

పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిభిరం
జిల్లా ఎస్పి కృష్ణకాంత్




**నెల్లూరు క్రైం, అక్టోబర్ 28, ప్రభాతవార్త** పోలీస్ సిబ్బంది తమ విధి నిర్వహణతో పాటు ఆరోగ్యానికి కూడా ప్రాధాన్యత ఇవ్వాలని, తద్వారా వృత్తిలో మరింతగా రాణించేందుకు వీలు కలుగుతుందని జిల్లా ఎస్పి కృష్ణకాంత్ పేర్కొన్నారు. పోలీసు అమరవీరుల వారోత్సవాలలో భాగంగా సోమవారం స్థానిక ఉమేష్ చంద్ర సమావేశం మందిరంలో ఏర్పాటు చేసిన ఉచిత మెగా మెడికల్ క్యాంపు, రక్తదాన శిభిరాన్ని ఎస్పీ ప్రారంభించారు. రక్తదానం ప్రాణదానంతో సమానమని, రక్తదానం విషయంలో అపోహలు వద్దని, ప్రతి ఒక్కరూ రక్తదానం చేయడం వలన ఇతరులకు ప్రాణదాతలు అవుతారని అన్నారు. నిస్వార్థంగా రక్తదానం చేయడానికి ముందుకు వచ్చిన పోలీసు సిబ్బంది, అధికారులకు, యువకులకి, స్టూడెంట్స్‌కి జిల్లా పోలీస్ శాఖ తరపున అందరికీ ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. పోలీసులందరూ మెగా మెడికల్ క్యాంప్ ద్వారా హెల్త్ చెకప్ చేపించుకొని ఆరోగ్యాన్ని జాగ్రత్తగా కాపాడుకోవాలని సూచించారు. ఈ వైద్య శిభిరంలో పలు వైద్య విభాగాలలో ప్రముఖ వైద్య నిపుణులచే పరీక్షలు నిర్వహణ, ఉచితంగా మందులు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 760 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ వైద్య శిభిరంలో ఏఎస్పి (అడ్మిన్) సిహెచ్ సౌజన్య, పిఎంపి అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, పోలీస్ యూనిట్ హాస్పిటల్ డాక్టర్ అఖిలేష్, పి. అశ్విన్ కుమార్, పి. మాధవ్ రావు, ఎం. వెంకటతరుణ్, ఆర్. గోకుల్ కృష్ణన్, సి. ప్రేమ్ దీవ్, డి. అజయ్ కుమార్, డా. రాజేంద్ర రెడ్డి, పి. సుధీర్, జి. సుజిత, ఎ. వైష్ణవి, పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సంస్థ ఆధ్వర్యంలో రక్తదాన శిభిరాన్ని, కమ్యూనిటీ పారామెడికల్స్, ప్రైమరీ పొవైడర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వైద్య శిభిరంనకు విచ్చేసిన ప్రతి డాక్టర్లకు, సిబ్బందికి ఎస్పి ధన్యవాదాలు తెలిపారు.

## పునరావృతం కాకుండా ప్రజా సమస్యలను పరిష్కరించండి

అదనపు కమిషనర్ నందన్



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 28, ప్రభాత వార్త :** రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికను నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ విభాగం సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించారు. అదనపు కమిషనర్ వై.ఓ నందన్ పాల్గొని అర్జీదారుల నుంచి వినతి పత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కమిషనర్ మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ అంశాల పై ప్రజల నుంచి అందుకున్న ఫిర్యాదులు పునరావృతం కాకుండా శాశ్వత పరిష్కారం అందించాలని, వాటన్నింటికీ నిర్ణీత సమయంలోగా పరిష్కారం అందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం అందుకున్న వినతులు పునరావృతం కాకుండా అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో శాశ్వత పరిష్కారం అందించాలని అదపను కమిషనర్ సంబంధిత సెక్షన్ అధికారులకు సూచించారు. విభాగాల వారీగా ఇంజనీరింగ్ -10, టౌన్ ప్లానింగ్ -2, పబ్లిక్ హెల్త్ -2, హౌసింగ్ -11, రెవెన్యూ -5 మొత్తం 30 ఫిర్యాదులను ప్రజా సమస్యల పరిష్కార వేదికలో అందుకన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో నగరపాలక సంస్థ సిటీ ప్లానర్ కృష్ణ కిషోర్, ఇతర అన్ని విభాగాల అధికారులు, సూపరెంటెండెంట్ లు సిబ్బంది పాల్గొన్నారు.

## మానసిక వికాసానికి శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరం

కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి



**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** మానసిక వికాసానికి, శారీరక దారుఢ్యానికి క్రీడలు ఎంతో అవసరమని కావలి ఎమ్మెల్యే దగు మాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. సోమవారం కావలి పట్టణంలోని పుల్లారెడ్డినగర్‌లో ఫ్రైమో టెన్నీస్ బాల్ క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడారు. క్రీడల్లో గెలుపోటములు సహజమన్నారు. ఓడిన వారు చింతించాల్సి న అవసరం లేదన్నారు. తర్వాత సాధించబోయే విజయానికి ఈ ఓటమి నాంది అవుతుందన్నారు. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 20 టీములు పాల్గొనగా ఏ టీంతో ఏ టీం పోటీ పడాలో ఎమ్మెల్యే డ్రా తీశారు. క్రికెట్ ఆడి అందరిని ఎమ్మెల్యే ఉత్సాహపరిచారు. క్రీడాకారుల ప్రశంసల్ని ఆయన అందుకున్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు తిరివీధి ప్రసాద్, దేవరకొండ శ్రీను, భోగ్యం కిషోర్‌కుమార్‌రెడ్డి, కేతిరెడ్డి విష్ణుతేజారెడ్డి, కావలి రూరల్ మండల ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, జనసేన కావలి పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయివిఠల్, క్రీడాకారులు పాల్గొన్నారు.

## గుర్రం జాషువా గ్రంధాలయ అభివృద్ధికి కృషి

మాజీ ఎమ్మెల్సీ బీదా రవిచంద్ర



**నెల్లూరు, అక్టోబరు28, ప్రభాతవార్త -విద్య** నగరం లోని గుర్రం జాషువా గ్రంధా లయ అభివృద్ధికి తనవంతు కృషిచేస్తామని మాజీ ఎమ్మె ల్సీ, తెలుగుదేశం పార్టీ జాతీ యప్రధాన కార్యదర్శి బీదా రవిచంద్ర పేర్కొన్నారు. సో మవారం స్థానిక గ్రంధాల యాన్ని ఆయన సందర్శిం చారు. అనంతరం నిర్వహించిన కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. జాషువా గంధ్రాలయాన్ని అంచలంచెలుగా అభివృద్ధిచేసి, బడుగు బలహీన వర్గాల అభివృద్ధికి తోడ్పాటు అందిస్తామన్నారు. నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సహకారంలో గ్రంధాలయం పునఃనిరా ్మణానికి శక్తి వంచన లేకుండా పాటుపడతామని హామీఇచ్చారు. గుర్రం జాషువా స్థారకచిహ్నాంగా దీనిని శాశ్వతంగా కాపాడుకునేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌కే.కాశీం, తెలుగుదేశం నాయకులు రమణయ్య , కృష్ణయ్య, కుమారి, ప్రేమ్, కుమార్, రేవతి, దత్తాత్రేయ, జయధర్, సురేంద్ర, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## హైవే నిర్మాణంలో భూమి కోల్పోయిన రైతులకు న్యాయం చేయండి

ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు



**కందుకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త** ప్రకాశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సా రియాను కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవా రం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పలు సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. కందుకూరు నియోజకవర్గంలో జరుగుతున్న నూతన హైవే 167బి కు ప్రభుత్వం భూ సేకరణ చేయడం జరిగింది. పట్టణానికి దగ్గరగా భూములు కలిగిన ఉన్న రైతులకు చెల్లించే నష్టపరిహారం విషయంలో రైతులకు అన్యాయం జరిగిందని, ప్రభుత్వం ఎకరాకు రూ.25లక్షలు మాత్రమే నష్టపరిహారం చెల్లించారని, కానీ అక్కడ బహిరంగ మార్కెట్లో భూమి విలువ సుమారు రూ.75లక్షలుగా ఉందని, దీని వలన భూమి కోల్పోయిన రైతులు న్యాయం చేయాల్సి ందిగా అర్జీలు రూపంలో మా దృష్టికి తీసుకురావడం జరిగిందని ఎమ్మెల్యే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. తగు విచారణ జరిపి భూ సేకరణ విషయంలోభూమి కోల్పోయిన రైతులకు నష్టం జరగకుండా న్యాయమైన పరిహారం అందే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ని ఎమ్మెల్యే కోరారు.

## సోమశిల నీటిమట్టం



**అనంతసాగరం, అక్టోబర్28ప్రభాతవార్త :** మండలంలోని సోమశిల జలాశయానికి ఎగువ ప్రాంతాల నుంచి సోమవారం సాయంత్రానికి 19,360క్యూసెక్కుల వంతున వరదప్రవాహం నమోదైంది. జలాశయం పూర్తిసామర్థ్యం 78 టిఎం సిలు కాగా ప్రస్తుతం జలాశమంలో 65.4 టిఎంసిల నీరు నిల్వ ఉంది. ఎస్ఎఫ్‌సికి 5, ఎన్ఎఫ్‌సికి 300, పెన్నా డెల్టాకు 50, కండలేరు వరదకాలువకు పదివేలు క్యూసెక్కుల వంతన నీటిని విడుదల చేస్తున్నారు. ప్రస్తుతం 98.83 మీటర్ల మేర నీటి మట్టం నమోదైనట్లు జలాశయం అధికారులు తెలిపారు.

# వర్షాలకు దేబ్బతిన్న రోడ్లకు మరమ్మతులు -మంత్రి నారాయణ

### నగరంలో నాలుగు ఇసుక రీచ్ లు



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక పరధిలో పెన్నా నది ఇరువైపుల నూతనంగా నాలుగు ఇసుక రీచ్ లను గుర్తించినట్లు, వీటిని రెండు రోజుల్లో ప్రజలకు అందుబాటులోకి తీసుకవస్తామన్నారు మున్సిపల్ మంత్రి వెల్లడించారు. సోమవారం ఉదయం నగరం లోని 54వ డివిజన్లో పెన్నా నదికి ఇరువైపులా విస్త ృతంగా పర్యటించిన మంత్రి నారాయణ ఆయంత్రం నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లా డు తూ ఇటీవల భారీ వర్షాలకు దెబ్బతిన్నటు వంటి నగరంలోని రోడ్ల మరమ్మతులకు రెండు రోజుల్లో టెండర్లు ఆహ్వానిస్తున్నామని వెనువెంటనే పనులు పూర్తి చేస్తామన్నారు. అదే విధంగా నగరం లోని డ్రైనేజీ కాలువలకు ఇరువైపులా కాంక్రీట్ వాల్స్ నిర్మించుటకు 28 కోట్ల రూపాయలు మంజూరు చేశామన్నారు. ఒక దాని వెంట ఒకటి అన్ని పనులు రాబోవు మార్చిలోపు పూర్తి చేస్తామన్నారు. మున్సి పల్ శాఖ గతంలో తీసుకున్న హడ్కో రుణాన్ని రాష్ట్ర ప్రభుత్వం భరించే విధంగా చర్యలు చేపట్టామ న్నారు. అలాగే సంగం బ్యారేజిలో ఇటీవల మరమ్మ తులకు గురైన రెండు పంపులను స్వయంగా పరిశీలించి సంబంధిత కంపెనీ వారితో మాట్లాడి యుద్ద ప్రాతిపదికన మరమ్మతులు పూర్తి చేయించా మన్నారు. అదే విధంగా గతంలో తాము పూర్తి చేసి నిరుపయోగంగా ఉన్నటువంటి నగరంలోని ఆరు ఏసి బస్సు షెల్టర్స్ ను అతి త్వరలో ప్రారంభిస్తామ న్నారు. రోడ్ల మధ్యలో ఉన్నటువంటి సెంట్రల్ డివైడర్స్ లో సుందరీకరణ పనులు కూడా చేపడుతా మన్నారు. నగరంలోని ప్రజలకు ఆహ్లాదాన్ని అందించే పార్కులను అభివృద్ధి చేస్తామని, స్వర్ణాల చెరువు దగ్గర నూతన పార్కు నిర్మాణానికి చేపడతామ న్నారు. అలాగే గ్రీన్ కార్పొరేషన్ ద్వారా పెన్నా నది రివర్ ఫ్రంట్‌ను 10 ఎకరాల్లో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటా మన్నారు. అదే విధంగా జిల్లాలో ఇసుక పాలసీ ను సమర్ధవంతంగా అమలు చేస్తామ న్నారు. ఇసుక రీచ్ల వద్ద ఏర్పాటు చేసిన సీసీ కెమరా లను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ మెషిన్లు ఉపయోగిం చకూడదన్న నిబంధనను ఖచ్చితంగా అమలు చేస్తా మన్నారు. నెల్లూరు నగర పరిధి లో పెన్నా నది ఇవత ల నూతనంగా నాలుగు ఇసుక రీచ్ లను గుర్తిం చి నట్లు, వీటిని రెండు రోజుల్లో ప్రజలకు అందుబాటు లోకి తీసుకవ స్తామన్నారు. నెల్లూరు నగరాన్ని స్మార్ట్ సిటీగా తీర్చిదిద్దేందుకు అన్ని చర్యలు చేపడతామ న్నారు. నగరపాలక సంస్థ కమిషనర్ సూర్య తేజ, డిప్యూటీ మేయర్ రూప్ కుమార్ యాదవ్ ఇతర అధికారులు అనధికారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి వైఖరి గర్హనీయం : మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, అక్టోబర్ 28, ప్రభాతవార్త** రాష్ట్రంలో ఇప్పుడు యధేచ్ఛగా ప్రజల ఆస్తిని దోచేస్తున్నారని, అమ్మేస్తున్నారని, తమ అనుయాయులకు ప్రభుత్వ పెద్దలు వాటిని కట్టబెడుతున్నారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి తెలిపారు. ఆ దిశలోనే తాజాగా మూడు పోర్టుల ప్రైవేటీకరణ మొదలు పెట్టారని ఆయన ఆక్షేపించారు. కృష్ణపట్నం పోర్టు సందర్శనకు వెళ్లిన సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, అక్కడి భద్రతా సిబ్బందిపై అత్యంత హేయంగా చేయి చేసుకున్నారని, దాన్ని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని వెల్లడించారు. ఒక సెక్యూరిటీని ఒక ఎమ్మెల్యే స్వయంగా కొట్టడం గతంలో ఎప్పుడూ ఎక్కడా చూడలేదన్న ఆయన చివరకు ఈ ఘటనను కూడా వక్రీకరిస్తున్నారని చెప్పారు. కృష్ణపట్నం పోర్టులోకి ఎమ్మెల్యేను అనుమతించలేదన్నది అవాస్తవం అని, ఆయనను ఎవరు ఆపలేదని, ఆయన వెంట ఉన్న ఇతర సిబ్బంది మీడియాను మాత్రం అనుమతించలేదని వివరించారు. బయటకు వచ్చిన తర్వాత మీడియాతో మాట్లాడమని సూచిస్తే తీవ్రంగా ఆగ్రహించిన సోమిరెడ్డి కారు దిగి వచ్చి సెక్యూరిటీ గార్డును కొట్టారని తెలిపారు. అలాంటి వ్యక్తి ప్రాతినిధ్యం వహిస్తున్న సర్వేపల్లికి తాను గతంలో ప్రాతినిధ్యం వహించానని, కానీ ఇప్పుడు ఎమ్మెల్యే ప్రవర్తనకు సిగ్గు పడుతున్నానని చెప్పారు. ఆయనకు ఆ పోర్టు యాజమాన్యంతో బేరసారాలు కుదరకనే ఈ వ్యవహారం చోటు చేసుకుందని, అందుకే ఆయన మంది మార్బలం, మీడియాతో పోర్టుకు వెళ్లారని తెలిపారు. వీరి ప్రవర్తన ఇలా ఉంటే, రేపు రాష్ట్రానికి పారిశ్రామిక వేత్తలు ఎవరైనా వస్తారా..? అని మాజీ మంత్రి ప్రశ్నించారు. రెడ్ కార్పెట్ పర్చాం, కాబట్టి పారిశ్రామికవేత్తలు రావాలని మీరు చెబుతూ ఈ విధంగా ప్రవర్తిస్తే ఎవరైనా ఇక్కడకు పెట్టుబడులకు వస్తారా..? ఇలా ఆ సిబ్బందిని రక్తం వచ్చినట్లు కొడితే వారు పెట్టుబడులకు ముందుకు వస్తారా అని నిలదీశారు. ఇప్పుడు పోర్టుల ప్రైవేటీకరణపై నిర్ణయం తీసుకుని, ఆర్థిక భారం వల్ల వాటిని చేపట్టలేకపోతున్నామని, అందుకే ప్రైవేటు పరం చేయాలని నిర్ణయించామని కూడా వారు వాదిస్తారని కాకాణి గోవర్ధన్‌రెడ్డి స్పష్టం చేశారు. తమ ప్రభుత్వ హయాంలో ఆ పోర్టులకు భూసేకరణ, రైతులకు చెల్లింపులు, రుణాల సేకరణతో పాటు అన్ని అనుమతులు సాధించి నిర్మాణం చేస్తుంటే మొత్తం కష్టాన్ని బూడిదపాలు చేస్తూ వాటిని ప్రైవేటు పరం చేసేందుకు టెండర్లు పిల్చారని ఆక్షేపించారు. గతంలో ఉమ్మడి రాష్ట్ర సీఎంగా ఉన్నప్పుడు కూడా చంద్రబాబు దాదాపు 56 ప్రభుత్వ రంగ సంస్థలు అమ్మేశారని మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి గుర్తు చేశారు.

## నిర్దేశిత గడువులోగా సమస్యలు పరిష్కరించడానికి చర్యలు




**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త** జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ప్రజల నుండి వచ్చిన అర్జీలను వేగవంతంగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో రెవెన్యూ అంశాలపై ఎక్కువ శాతంలో అర్జీలు వస్తున్నాయన్నారు. ముఖ్యంగా రెవెన్యూ, భూ సర్వే సమస్యలపై అర్జీలు ప్రజల నుండి వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమానికి ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యతనిస్తుందన్నారు. ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వచ్చిన అర్జీలను అధికారులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ముఖ్యమంత్రి కార్యాలయం నుండి ప్రజా ప్రతినిధుల నుండి వచ్చిన అర్జీలపై సత్వరమే చర్యలు తీసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. అర్జీదారులను పదేపదే కార్యాలయం చుట్టూ తిప్పుకోకుండా సమస్యలకు పరిష్కారం చూపాలని ఆయన అన్నారు. పరిష్కరించలేని సమస్యలను అర్జీలకు రాతపూర్వకంగా ఎండార్స్మెంట్ రూపంలో తెలియజేయాలని ఆయన చెప్పారు. ఈ రోజు జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వివిధ రకాల సమస్యలపై 302 అర్జీలు వచ్చాయని జిల్లా కలెక్టర్ తెలియజేశారు. ఈ సందర్భంగా నెల్లూరు నగరం సంతపేటకు చెందిన కారణి వెంకటేశ్వర్లు, వికలాంగుడు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ట్రై సైకిల్ కావాల్సి ందిగా కోరుతూ గతంలో అర్జీ ఇచ్చి ఉన్నారని ఈ విషయమై జిల్లా కలెక్టర్ స్పందిస్తూ కరణి వెంకటేశ్వర్లకు 50 వేల రూపాయిలు విలువగల ట్రై సైకిల్‌ను కలెక్టరేట్‌లో పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయితీ అధికారి శ్రీధర్ రెడ్డి, జిల్లా పరిషత్ సిఇఒ జె. మోహన్ రావు, నెల్లూరు రెవెన్యూ డివిజనల్ అధికారి అనూష, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విజయ్ కుమార్, మెప్మా ప్రాజెక్టు డైరెక్టర్ రవీంద్ర, డ్వామా అసిస్టెంట్ ప్రాజెక్టు ఆఫీసర్ కనకదుర్గ భవాని, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినయ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## రీచ్‌ల్లో మిషన్లు పెడితే సీజ్

ఇసుకను ఉచితంగా తీసుకెళ్లొచ్చు
మంత్రి పొంగూరు నారాయణ



**నెల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** రాష్ట్రాభివృద్ధి కోసం సీఎం చంద్రబాబు ఉచిత ఇసుక పాలసీ విధానాన్ని తీసుకువచ్చారని, ప్రజలందరూ ఇసుకని ఉచితంగా తీసుకెళ్లవచ్చని, ఈ రీచ్‌ల్లో మిషన్లతో తవ్వకాలు జరిపితే సీజ్ చేస్తామని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ హెచ్చరించారు. నెల్లూరు సిటీ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ, బోడి గాడి తోట గాంధీ గిరిజన కాలనీ, దీనదయాల్ నగర్, పొర్లుకట్ట, పొట్టేపాలెం పలు ప్రాంతాల ఇసుక రీచ్‌లను ఆయన అధికారులు, టీడీపీ నాయకులతో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఇసుక రీచ్‌ల పరిస్థితిని అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కడా ఎటువంటి ఇబ్బంది లేకుండా ప్రజలకి ఇసుకను అందించాలని మంత్రి అధికారుల్ని ఆదేశించారు. అనంతరం మంత్రి నారాయణే స్వయంగా ట్రాక్టర్‌లో ఎక్కి పెన్నా నదిలోకి వెళ్లి ఇసుక రీచ్‌ల పరిస్థితిని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి నారాయణ మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే.. ఫస్ట్ రియల్ ఎస్టేట్, కనస్ట్రక్షన్స్ డవలప్ కావాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ముఖ్య ఉద్దేశమన్నారు. అందుకనే ఎవరు ఇబ్బంది పడకూడదనే ఉచిత ఇసుక పాలసీని తీసుకువచ్చారన్నారు. ట్రాక్స్‌లు తీసేసి ఎవరైనా ఎడ్ల బండ్లపై ఇసుకను ఉచితంగా తీసుకెళ్లవచ్చని ప్రభుత్వం స్పష్టం చేసిందన్నారు. నెల్లూరు సిటీ పరిధిలో మైన్స్, రెవెన్యూ, కార్పొరేషన్ అధికారులు సుమారు నాలుగు ఇసుక రీచ్‌లను ఏర్పాటు చేశారని తెలిపారు. దీని వల్ల ట్రాక్టర్ ఇసుక రూ.4వేల నుంచి రూ.5వేలు ఉంటే ఒక్క సారిగా రూ.2వేల నుంచి రూ.1500 లోపే పడిపోయిందన్నారు. దగ్గరగా ఉంటే రూ.1500లు, దూరంగా ఉంటే రూ.2వేల లోపు ఖర్చవుతుందన్నారు. దీంతో ప్రజలు ఇసుకని ఎంతో ఫ్రీగా, స్వేచ్ఛగా తీసుకెళ్తున్నారన్నారు. మరో 4 రీచ్‌లను ఓపెన్ చేయాలని, ఇప్పటికే కలెక్టర్, కమీషనర్‌లకు తెలియజేయడం జరిగిందన్నారు. మొత్తం మీద ఇసుక రేటు రూ.1200లకు రావాలన్న ఆలోచనలతోనే ప్రజలకు దగ్గర ఏరియాలో రీచ్‌లను ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. నెల్లూరు సిటీలో ఎక్కువ రీచ్‌ల ఓపెన్ చేయడం వల్ల రద్దీ తగ్గుతుందన్నారు. ముఖ్యంగా రీచ్‌ల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి వాటి మానటరింగ్ కలెక్టర్, ఎస్పీ, కార్పొరేషన్ కార్యాలయాలకు ఇవ్వాలని ఇప్పటికే అధికారుల్ని ఆదేశించడం జరిగిందన్నారు. రీచ్‌లలో మిషన్లు పెట్టకూడదని, పొరపాటున పెడితే వాటని పోలీసులు సీజ్ చేసి కేసులు నమోదు చేస్తారని మంత్రి హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమీషనర్ సూర్యతేజ, నారాయణ విద్యా సంస్థలజనరల్ మేనేజర్ వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, టీడీపీ ముఖ్య నేతలు, నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణ



**ముత్తుకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త** కృష్ణపట్నం పోర్టులో కంటైనర్ టెర్మినల్ పునరుద్ధరణే మా అందరి లక్ష్యమని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం అఖిల పక్ష నాయకులతో కలిసి కృష్ణపట్నం పోర్టు సిఈవో జగదీష్ పటేల్‌తో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి బేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడుతూ శ్రీ కృష్ణదేవరా యల కాలంలో ప్రారంభమైన కృష్ణపట్నం పోర్టును ఆదానీ యాజమాన్యం మూసివేసే పరిస్థితి తేవడం ఎంత వరకు న్యాయమని ప్రశ్నించారు. ఎగుమతులు, దిగుమతులను కాటుపల్లి, ఎన్నూరులకు మార్చి కాలుష్యం వెదజల్లే బొగ్గు, బూడిదను మా ప్రజలకు రుద్దుతారా అని అన్నారు. ఇప్పుడు కాటుపల్లి, ఎన్నూరులలో వారం రోజులు ఎదురుచూడాల్సి న పరిస్థితి ఏర్పడడంతో పాటు పెరిగిన రవాణా ఖర్చుల భారం కూడా రైతులపైనే పడుతోందన్నారు. కృష్ణ పట్నం పోర్టు కోసం ఆరు వేల ఎకరాలు, కృష్ణపట్నం ఎస్ఈజెడ్ కోసం 8 వేల ఎకరాలు, రిలయన్స్ ప్రాజెక్టు కోసం 2600 ఎకరాలు, కిసాన్ సెజ్ కోసం 2300 ఎకరాలను మా రైతులు త్యాగం చేశారన్నారు. 2600 ఎకరాలతో ఏర్పాటు కాబోతున్న క్రిస్ సిటీ కూడా పోర్టు, కంటైనర్ టెర్మినల్ ఆధారంగానే ఈ ప్రాంతానికి మంజూరయ్యాయన్నారు. క్రిస్ సిటీతో వస్తున్న ప్రధానమంత్రికి కొత్త పరిశ్రమలతో స్వాగతం పలకాల్సి ందిపోయి కంటైనర్ టెర్మినల్ మూసేశామని ఆదానీ చెబుతారా అని అన్నారు. తాతముత్తాలు ఇచ్చిన భూములు, గ్రామాలను ఈ ప్రాంత రైతులు కృష్ణపట్నం పోర్టు ఏర్పాటు కోసం త్యాగం చేస్తే మీరు కంటైనర్ టెర్మినల్ మూసేసి వారి పొట్టకొడుతారా అని ప్రశ్నించారు. కంటైనర్ టెర్మినల్ ఇక్కడి నుంచి తరలిపోవడంతో వృత్తి నిపుణులు, పట్టభద్రుల నుంచి లారీ డ్రైవర్ల వరకు 10 వేల మంది ఉద్యోగాలు కోల్పోయారన్నారు. గతంలో అఖిలపక్షంతో కలిసి సారా వ్యతిరేక ఉద్యమం చేశామని ధర్మల్ పవర్ ప్రాజెక్టులకు వ్యతిరేకంగా పోరాడుతామన్నారు. అనంతరం 20 రోజులు సమయం ఇస్తే అవసరమైన చర్యలు జగదీష్ పటేల్ హామీ ఇచ్చారు. బిజెపి రాష్ట్ర నేత కర్నాటి ఆంజనేయరెడ్డి, రవీంద్రరెడ్డి, సంపత్ కుమార్, సర్వేపల్లి నియోజకవర్గ జనసేన ఇన్చార్జి బొబ్బేపల్లి సురేష్ నాయుడు, సిఐటియు నేత మోహన్ రావు, సిపిఐ నాయకుడు శంకర్ కిషోర్, తెలుగుదేశం పార్టీ నాయకులు మండల పార్టీ అధ్యక్షులు పల్లం రెడ్డి రామ్మోహన్ రెడ్డి, టిడిపి మండల ప్రధాన కార్యదర్శి మల్లికార్జున యాదవ్, ఈదురు రామ్మోహన్ రెడ్డి, మునుకూరు రవికుమార్ రెడ్డి, రాగాల శివకృష్ణ, కోదండయ్య, సర్వేపల్లి ఐటి విభాగ నాయకులు తిరుమల శెట్టి సతీష్ నాయుడు, మాజీ ఎంపిపి భీమయ్య, అక్కయ్యగారు ఏడుకొండలు, ధీనయ్య, వివిధ గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## బాధితులకు అండగా సీఎం రిలీఫ్ ఫండ్



**నెల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** అత్యవసర సమయాల్లో బాధితులకు, ప్రజలకు తక్షణమే సహాయ సహకారాలు అందించడంలో స్పందించే ఏకైక వ్యక్తి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడని, రాష్ట్ర పురపాలక పట్టణాభివృ ద్ధి శాఖ మంత్రి పొంగూరు నారాయణ కొనియాడారు. నగరంలోని గోమతి నగర్‌లో ఉన్న మంత్రి క్యాంపు కార్యాలయంలో డివిజన్ టీడీపీ శ్రేణులకు సమస్యల పరిష్కారంపై దిశానిర్ధేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం బడుగు, బలహీ వర్గాల సంక్షేమం, ఆరోగ్యం పట్ల పూర్తి భరోసా కల్పిస్తోందని అన్నారు. అనంతరం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన నిధులను బాధిత కుటుంబాల వారికి అందజేశారు. సీఎం రిలీఫ్ ఫండ్ అందుకున్న వారిలో సిటీ నియోజకవర్గానికి చెందిన కొండూరు శివప్రసాద్ రూ.2,39,321, కాశిరెడ్డి చిన్నపరెడ్డి రూ.1,08,600, కందుకూరు శ్రీనివాసచార్యులు రూ.1,18,881, యల్లాల పెంచలయ్య రూ.76,304, నాయుడు సుజన రూ.75వేలు వంతున మొత్తం రూ.6,18,106 నిధులను అందుకున్నారు. బాధిత కుటుంబాల వారంత మంత్రి నారాయణకు ధన్యవాదాలు తెలియజేశారు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న నిరుపేదలకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సాయం కూటమి ప్రభుత్వం అందిస్తోందన్నారు. సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా రాష్ట్ర వ్యాప్తంగా ఎందరో నిరుపేదల ప్రాణాలు నిలబడుతున్నాయని తెలిపారు. రాష్ట్రంలో వైద్యం, విద్యకు సీఎం చంద్రబాబునాయుడు పెద్ద పీట వేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర, రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ షేక్ అబ్దుల్ అజీజ్, టీడీపీ ముఖ్య నేతలు పాల్గొన్నారు.

## అమ్మబాబోయే... పందుల పెంపకం దారులా



**బుచ్చి అక్టోబర్ 28 ప్రభాతవార్త** మా కాలనీలో పందుల పెంపక దారులను చేర్చవద్దంటు కోదండ రామస్వామి దేవస్దానం వెనుక జగనన్న లేవుట్ ప్రజలు సోమవారం బుచ్చిరెడ్డిపాళెం బస్టాండ్‌లో రాస్తారోకు నిర్వహించారు. బుచ్చిరెడ్డిపాళెం నడి టౌన్‌లో అత్యంత సమస్యాత్మకంగా ఉన్న పందుల పెంపక దారులను అక్కడ నుండి పంపించి వేయాలని అనేక సార్లునాయకులు, ప్రజలు అధికారులను కోరి ఉన్నారు. అయితే ఈవిషయంపై స్పందించిన కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి పోలీస్ ఫోర్సుతో అక్కడ నుండి వారిని లేపి వేశారు. వారిలో జగనన్న కాలనీలో 5 మందికి ఇండ్లపట్టాలు ఇచ్చి వున్నారు. అవే కాకుండా మరి కొంతమందిని కూడా జగనన్న లేవుట్‌లో నిర్మాణం చేసుకుంటు ఖాళీగా ఉన్న ఇండ్లలో తాత్కాలికంగా ఉండమనడంతో జగనన్న లేవుట్‌లో నివాసాలు ఉంటున్న వారికి ఆగ్రహాం కట్టలు తెంచుకుంది. పందుల పెంపక దారులు అంటేనే ప్రజలు హడలిపోతున్నారు. అటువంటి వారిని మా ఇండ్ల వద్ద తీసుకొని పెట్టడం ఏమిటంటు జగనన్న కాలనీ వాసులు ఆగ్రహాం వ్యక్తం చేశారు. ఈవిషయమై కౌన్సిలర్ యరటపల్లి శివకుమార్‌రెడ్డి మాట్లాడుతు పందుల పెంపక దారులను జగనన్న లేవుట్‌లలో ఉంచేందుకు ప్రజలు ఇష్టపడడం లేదని అన్నారు. వారిని గ్రామానికి దూరంగా ప్రత్యేకంగా స్దలం కేటాయించి అందులో ఉంచాలని ఆయన కోరారు. జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి స్పందించి పందుల పెంపక దారులను ఊరి బయట ఉంచాలని ఆయన కోరారు. బస్టాండ్‌లో రాస్తారోకు నిర్వహించడంతో పెద్దఎత్తున వాహనాలు నిలిచిపోయాయి.

## జాతీయ హిందూ ధార్మిక సభలో రాజరాజేశ్వరనాందస్వామి



**సంగం అక్టోబర్ 28 ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ సాధు పరిషత్ ఆద్వర్యంలో తిరుపతిలో జాతీయ హిందూధార్మిక సభను వేడుకగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఇతర రాష్ట్రాల నుండి అనేక మంది సాధువులు,ఆశ్రమ పీఠాధిపతులు వేలాదిగా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో సంగంలోని శ్రీరాజరాజేశ్వరీ పీఠం పీఠాదిపతులు రాజరాజేశ్వరానందస్వామి పాల్గొన్నారు.అంతర్‌జాతీయ ఆద్మాత్మి కేంద్రమైన తిరుమల శ్రీవెంకటేశ్వరస్వామి పుణ్యక్షేత్రానికి రోజు లక్షలమంది భక్తులు దీక్షతో దర్శించుకుంటుంటారు. తిరుపతి పట్టణంలో కపిలేశ్వరస్వామి గోవిందరాజుల స్వామి పద్మావతి అమ్మవారు, శ్రీనివాస మంగాపురం లాంటి పవిత్రదేవాలయం దర్శించే మార్గంలో మదు,మాంసం, దుకాణాలు తీసి వేసి తిరుపతిని టెంపుల్‌సిటిగామార్చాలని సమావేశంలో తీర్మానించినట్లు శ్రీరాజరాజేశ్వరానందస్వామి తెలిపారు. ఈకార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ సాదు పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పూజ్యా శ్రీ శ్రీనివాసానంద సరస్వతీస్వామి, అధ్యక్షత వహించారు. ఈకార్యక్రమంలో సంగం రాజరాజేశ్వరీనందస్వామి మాట్లాడుతు ప్రతి హిందూవు ఇంట భగవద్గీత ఉంటే పిల్లలు పెద్దలు చదివితే ఆత్మజ్ఞానం,మనశాంతి సమాజశాంతి కలుగుతుందని స్వామి తెలిపారు.ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్రనాయకులు భాను ప్రకాష్‌రెడ్డి, తిరుపతి నియోజకర్గం జనసేన నాయకులు కిరణ్‌రాయి తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలి
### ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ



**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** రాష్ట్ర వ్యాప్తంగా వున్న విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కరించాలని ఎస్ఎఫ్ఐ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కావలి పట్టణంలో భారీ ర్యాలీని నిర్వహించారు. ఈ ర్యాలీ కావలి ఆర్డీవో కార్యాలయం వరకు చేరింది. ఆర్డీవో వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యం.హర్ష, కావలి పట్టణ కార్యదర్శి ఉదయ్‌కుమార్‌లు మాట్లాడారు. రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా విద్యా రంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. పెండింగ్‌లో వున్న కోట్ల రూపాయల విద్యాదీవెన, వసతి దీవెనలను వెంటనే విడుదల చేయాలన్నారు. అలాగే ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలన్నారు. తల్లికి వందనం, పూర్తి ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలుపై స్పష్టత ఇవ్వాలన్నారు. జీవో నెం.77 రద్దు చేసి పిజి చదివే విద్యార్థులందరికి ఫీజు రీయింబర్స్‌మెంట్ వర్తింపజేయాలన్నారు. యూనివర్సిటీలో ఖాళీగా వున్న అధ్యాపక పోస్టుల్ని భర్తీ చేయాలన్నారు. సంక్షేమ హాస్టల్స్‌కు సొంత భవనాలు కేటాయించాలన్నారు. డిగ్రీలో మేజర్, మైనర్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు యం.జీవన్, కావలి కమిటీ సహాయ కార్యదర్శి వి.మోక్షిత్ సాయి, సభ్యులు లోకేష్, భాను, సన్ని, అరుణ్, షైక్, నాయబ్‌రసూల్‌తో పాటు విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్‌పై అవగాహన కలిగి ఉండాలి



**కావలి రూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త** : ఇటీవల కాలంలో సైబర్ క్రైమ్ నేరాలు అధికంగా జరుగుతున్నాయని తగు జాగ్రత్తలు పాటిస్తూ వుండాలని కావలి రూరల్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు తెలిపారు. పోలీస్ అమరవీరుల దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా ఎస్పీ కృష్ణకాంత్ ఆదేశాల మేరకు కావలి రూరల్ మండలం సిరిపురం గ్రామంలోని గ్లోబల్ ఇంగ్లీషు మీడియం స్కూల్‌లో సోమవారం సైబర్ క్రైమ్‌పై జరుగుతున్న మోసాలపై కావలి రూరల్ సిఐ జి.రాజేశ్వరరావు విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు.

## గ్యాస్ సబ్సిడీని బ్యాంక్‌లలో జమ చేయవద్దు
### ధర్నా చేపట్టిన దళిత సంఘర్షణ సమితి



**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త :** గ్యాస్ సబ్సిడీని బ్యాంక్‌లలో జమ చేయవద్దని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్.మల్లి డిమాండ్ చేశారు. సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయ ఆవరణలో ధర్నా నిర్వహించి గ్రీవెన్స్‌డేలో ఆర్డీవో వంశీకృష్ణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డారు. దీపావళి పండుగ నుండి సంవత్సరానికి మూడు గ్యాస్ సిలిండర్లు తెల్ల రేషన్‌కార్డు దారులకు ఉచితంగా ఇవ్వడం మంచిదేనన్నారు. అయితే దానికి వచ్చే సబ్సిడీ బ్యాంక్‌లలో జమ చేయడం వల్ల అనేక ఇబ్బందులు వున్నాయన్నారు. బ్యాంక్ లావాదేవీలు సక్రమంగా చేయలేకపోవడం వల్ల ప్రజలు ఇబ్బందులు పడతారన్నారు. అంతేకాకుండా పేదవారి డబ్బులు బ్యాంకులు గుంజుకుంటున్నాయన్నారు. గతంలో కూడా వృద్దాప్య, వికలాంగుల పెన్షన్ బ్యాంకులలో జమ చేయడం వల్ల 6 వేలు పింఛనుదారులకు 1500 రూపాయలు ఇచ్చారన్నారు. ఈ విధంగా 400 కోట్లు వృద్దాప్య పింఛను కింద జమ చేశారన్నారు. సబ్సిడీ డబ్బులను సచివాలయం ఉద్యోగుల ద్వారా ఇవ్వాలన్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మకూరి వెంకటేశ్వర్లు, టి.శ్రీనివాసులు, మోహన్‌రావు, అంచిపాక వేణు, చెరుకూరు జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు వ్యతిరేకంగా కావలిలో మద్యం షాపుల్ని తొలగించాలి
### ప్రజా సంఘాల పోరాట కమిటీ డిమాండ్

**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** : నిబంధనలకు వ్యతిరేకంగా జనావాసాలు, బస్టాండ్, విద్యాలయాలు, హోల్‌సేల్ బట్టల దుకాణాలకు సమీపంలో పెట్టిన ప్రైవేట్ మద్యం దుకాణాలను వెంటనే తొలగించాలని ప్రజా సంఘాల పోరాట కమిటీ నేతలు డిమాండ్ చేశారు. సోమవారం కావలి ఆర్డీవో కార్యాలయంలో గ్రీవెన్స్‌డేలో ఈ నేతలు ఆర్డీవో వంశీకృష్ణను కలిసి వినతి పత్రం అందజేశారు. ఉద్యమాల పుట్టినిల్లు నెల్లూరు జిల్లా మహిళలు నడిపిన సారా, మద్య నిషేధ ఉద్యమాలను వాటి ఫలితంగా సాధించుకున్న సారా నిషేధాన్ని, మహిళల గౌరవభద్రతను దృష్టిలో వుంచుకుని సంపూర్ణ మద్యనిషేధాన్ని ఏ ప్రభుత్వం చేపట్టలేదన్నారు. నిరాశలో వున్న మహిళలకు ఉపశమనాన్ని ఇస్తూ 'మద్యంనగర్' ఏర్పాటు చేయాలని, జనావాసాల వద్ద వెలసిన మద్యం దుకాణాలను ఎత్తివేసి మహిళల మానప్రాణాలను కాపాడాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి, హోం మినిస్టర్, ఎక్సైజ్ మినిస్టర్, కావలి ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్, జిల్లా ఎక్సైజ్ డిప్యూటీ కమీషనర్లకు రిజిష్టర్ పోస్టు ద్వారా పంపుతున్నామన్నారు. అలాగే కావలి ఎక్సైజ్, కావలి డిఎస్పీకి కూడా అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ప్రజా సంఘాల పోరాట కమిటీ నేతలు ఎన్.రవీంద్ర, చాకలకొండ శారద, టి.లక్ష్మి,డి.మురళి, కె.అరవింద్‌బాబు, కె.సూర్య, ఎస్.మల్లి తదితరులు పాల్గొన్నారు.

## మత్స్యకారులు ఎదురుకుంటున్న సమస్యలు పరిష్కరించండి




**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్ సముద్ర తీర ప్రాంత మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని తిక్కన ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదికలో కలెక్టర్ ఓ. ఆనంద్‌కు ఏపీ సముద్ర తీర ప్రాంత మత్స్యకార సంఘం అధ్యక్షులు బి. గోవింద్ ఆధ్వర్యంలో వినతి పత్రం అందించడం జరిగింది. మత్స్యకారుల ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారం చేయాలని కలెక్టర్‌ని కోరారు. పక్క రాష్ట్రాలైన తమిళనాడు పాండిచ్చేరి కేరళ రాష్ట్రాలకు సంబంధించిన బోట్లు ఏపి రాష్ట్రంలోకి ముఖ్యంగా మత్స్యకారుల ఫైబర్ బోట్లు సహాయంతో చేపలు వేట చేసుకునే ప్రాంతానికి రానివ్వకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు. మత్స్యకారులు చేపల వేటకు ఉపయోగపడే పరికరాలు బోట్లు వలలు ఇంజన్లు 75 శాతం సబ్సిడీతో ప్రభుత్వానికి ప్రతి సంవత్సరం మత్స్యకారులకు ఇవ్వాలని కోరారు. చేపల వేట చేస్తూ ప్రమాదవశాత్తు మరణించిన మత్స్యకారునికి ఆ గ్రామ కాపుల సమక్షంలో బాధితులు కుటుంబానికి 20 లక్షల రూపాయలు ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని ఈ సందర్భంగా ఎస్సి, ఎస్టీలకు ఇస్తున్నాయి. ఎస్సీ ఎస్టీలకు ఇస్తున్నాయిరా 200 యూనిట్ల ఉచిత కరెంటు మత్స్యకారులకు కూడా ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి నెల్లూరు ప్రకాశం జిల్లా మత్స్యకార గ్రామాలు, కాపులు, మత్స్యకార సభ్యులు పాల్గొన్నారు.

## కూటమి ఎమ్మెల్యేకి విఘాతం కలిగిస్తే సహించం
### కందుకూరు నియోజకవర్గ జనసేన నాయకులు



**కందుకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త** ఉమ్మడి ప్రకాశం జిల్లా కందుకూరు నియోజకవర్గ కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి వ్యతిరేకంగా ఎవరైనా సరే ఎలాంటి విఘాతం కలిగించిన సహించబోమని జనసేన జిల్లా కార్యక్రమాల కార్యదర్శి కొణిదెన శ్రీనివాసులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఏర్పడి ఇప్పటికి ఐదు నెలలు పూర్తయి ఇప్పడిప్పుడే వివిధ ప్రభుత్వ శాఖల్లో అధికారుల బదిలీలు పూర్తి కావస్తున్నాయి. ఇలాంటి తరుణంలో కూడా ప్రభుత్వ కార్యక్రమాల్లో నిర్విరామంగా చురుగ్గా పాల్గొంటున్న వ్యక్తి ఇంటూరి నాగేశ్వరరావు. మొన్నటి విజయవాడ వరదలు బీభత్సం సృష్టించినప్పుడు కూడా అక్కడ ఆదితుల పక్షాన నిలబడి నాగేశ్వరరావు పని చేశారు. ప్రభుత్వం ప్రకటించిన ప్రతి సంక్షేమ పథకాలను నియోజకవర్గంలో సంపూర్ణంగా అమలయ్యేలా చర్యలు తీసుకుంటున్నారు. ఇటీవల నియోజకవర్గ రైతుల శ్రేయస్సు దృష్టిలో ఉంచుకుని సోమశిల జలాలు రాళ్ళపాడు రిజర్వాయర్‌లోకి చేరడం కోసం కాల్వ మరమ్మత్తులకు రూ.5లక్షలు సొంత నిధులను కేటాయించిన రైతు బాంధవుడు కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు. ఇలాంటి ఎమ్మెల్యేకి విఘాతం కలిగించేలా ఎవరైనా సరే సహించబోమని జనసేన నాయకులు మూలగిరి శ్రీనివాస్ పేర్కొన్నారు. కందుకూరులో విచిత్రమైన పరిస్థితులు నెలకొన్నాయి. గత వైకాపా ప్రభుత్వ కాలంలో కందుకూరు నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి పనులు జరగనప్పటికి ఎలాంటి అభివృద్ధి కూటములు గాని, సంఘాలు గాని ఉద్యమాలు చేసే సాహసం చేయలేదు. మరికొందరు తమకు టికెట్ రాలేదని, గెలిచిన తర్వాత నియోజకవర్గ పెత్తనం తమకు ఇవ్వలేదనే అక్కసుతో ఏదో అదృష్టం ఉండి ఇంటూరి నాగేశ్వరరావు గెలిచారని ప్రచారం చేయడం సబబు కాదని, ఎందుకంటే ఎన్నికలకు పూర్వమే ఇంటూరి నాగేశ్వరరావు నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో క్షేత్ర స్థాయిలో పర్యటించి నాటి వైకాపా పాలకుల ఆగడాలు ప్రజల ఇబ్బందులు పరిపూర్ణంగా అర్థం చేసుకుని రాబోయే ఎన్నికల్లో గెలిపిస్తే పాత కుహనా రాజకీయాలను తుంగలో తొక్కి ప్రతి ఒక్కరికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఆ దిశగా కూటమి పార్టీలైన జనసేన, బీజేపీ శ్రేణుల సంపూర్ణ మద్దతుతో గతంలో ఎన్నడూ లేని విధంగా అఖండ మెజార్టీ చవిచూశారు. కాబట్టి కూటమి ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి మచ్చవచ్చే విధంగా ఎవరు ప్రయత్నించినా సమర్ధవంతంగా ఎదుర్కొనేందుకు కందుకూరు నియోజకవర్గ జనసేన పార్టీ అండగా ఉంటుందని అన్నంగి చలపతి తెలిపారు.

## టీఎన్‌టీయూసి రాష్ట్ర కార్యదర్శి ఆకస్మిక మృతి



కోవూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త : టీడీపీ అనుబంధ సంస్థ టీఎన్‌టీయూసీ రాష్ట్ర కార్యదర్శి నిక్కుదల నాగేశ్వరరావు సోమవారం తెల్లవారు జామున ఆకస్మికంగా మృతిచెందారు. తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో చేరి అప్పటి నుంచి ఒక నిబద్ధత గల నాయకునిగా పనిచేసి పార్టీ పెద్దల అభిమానం కూడా పొందారు. ఇటీవల గుండెపోటు రావడంతో అపోలో ఆస్పత్రిలో చికిత్స నిమిత్తం కుటుంబ సభ్యులు చేర్పించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుంచి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి దంపతులు 8 లక్షల రూపాయలు అందజేయగా , వీపీఆర్ ఫౌండేషన్ నుంచి వీపీఆర్ దంపతులు మరో 5 లక్షలను నాగేశ్వరరావు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఇంత చేసినా నాగేశ్వరరావు మృతిని ఎవరూ ఆపలేకపోయారు. ఈ మేరకు సోమవారం నిర్వహించిన అంత్యక్రియలకు టీడీపీ నాయకులు పాల్గొని ఘన నివాళులర్పించారు.

## పొదలకూరు హౌసింగ్ ఏఈగా మల్లినేని మహేష్



**పొదలకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** పొదలకూరులో పనిచేస్తున్న హౌసింగ్ ఏఈ శివకుమార్ సాధారణ బదిలీలో భాగంగా వెంకటాచలం మండలంకి బదిలీ అయ్యారు. ఆయన స్థానంలో పొదలకూరు హౌసింగ్ ఏఇగా కావలి డివిజన్‌లో పనిచేస్తున్న మల్లినేని మహేష్ సోమవారం బాధ్యతలను స్వీకరించారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ ఇళ్ల నిర్మాణానికి సంబంధించి ఎటువంటి సహాయ, సహకారాలు కావాలన్నా ప్రజలకు అందించేందుకు సిద్ధంగా ఉన్నామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో వర్క్ ఇన్స్పెక్టర్ కృష్ణారెడ్డి ఉన్నారు.

## క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలి




**విడవలూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రం ప్రభుత్వ వైద్యశాలలో నిర్వహించిన విపిఆర్ ఫౌండేషన్ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ చికిత్స కార్యక్రమంలో తహశీల్దార్ చంద్రశేఖర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్యాన్సర్ పరీక్షలు, వైద్యాధికారుల పనితీరును పరిశీలించారు. కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అందిస్తున్న సేవలను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఐటిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సత్యవోలు సత్యరెడ్డి, వైద్య అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## చట్టాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలి



**వరికుంటపాడు, అక్టోబర్ 28,ప్రభాతవార్త :** పోలీసు వ్యవస్థ ,చట్టాలపై విద్యార్థి దశ నుండే అవగాహన కలిగివుండాలని ఎస్సై రఘునాథ్ అన్నారు.సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ లో వరికుంటపాడు ఉన్నత పాఠశాల విద్యార్థులకు పోలీసు అమరవీరుల దినోత్సవం జరుగుతున్న వారోత్సవాల్లో భాగంగా పోలీసు వ్యవస్థ పై అవగాహన కల్పించారు.ఓపెన్ హౌస్ కార్యక్రమములో పోలీస్ స్టేషన్ ను విద్యార్థులు సందర్శించారు.ఈ సందర్భంగా ఎస్సై రఘునాథ్ మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ లో విధుల నిర్వహణ ,బాధ్యతలు ,ఉద్యోగులు వంటి అంశాలపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలన్నారు.కేసుల వివరాలు ఎలా సేకరిస్తారో,కంప్లేంట్ దారుల పట్ల పోలీసులు వ్యవహారణ గురించి విద్యార్థులకు వివరించారు.సమాజంలో పోలీసులకు ప్రజలు అండగా ఉంటారన్నారు.విద్యార్థి దశలోనే పోలీస్ వ్యవస్థ గురించి తెలుసుకొని భావి భారతంలో సమాజ అభివృద్ధిలో,దేశ సేవలో విద్యార్థులు భాగం కావాలని కోరారు.ఈ కార్యక్రమములో సిబ్బంది లోకసాని ప్రసాద్,రమణయ్య, కృష్ణ,సుబ్బయ్య, చంద్రపాల్, బాలచంద్ర,రవి తదితరులు పాల్గొన్నారు.

## డిసిపల్లిలో రైతులకు అవగాహనా సదస్సు




**మర్రిపాడు, అక్టోబర్28ప్రభాతవార్త:** మండలంలోని డిసిపల్లి పొగాకు బోర్డు పరిధిలోని పొగాకు రైతులకు సోమవారం బోర్డువేలం కేంద్ర నిర్వహణాధికారి జి.రాజశేఖర్ ఆధ్వర్యంలో ప్రత్యామ్నాయ పంటలపై అవగాహనా సదస్సును నిర్వహించారు. ఈకార్యక్రమంలో పొగాకు రీజనల్ ఆఫీసు ఎజిఒ తులసి, కెవికె కందుకూరు శాస్త్రవేత్తలు ప్రసాద్‌బాబు, వెంకటేశ్వర్లు, మర్రిపాడు అగ్రికల్చర్ ఆఫీసర్ రామ్మోహన్‌పాల్గొన్నారు. ఈసందర్భంగా వేలంకేంద్ర నిర్వహణాధికారి జి.రాజశేఖర్ మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగాద పొగాకు పంట పెరుగుతుందని కావున పొగాకు రైతులు పొగాకు బోర్డ్ ఇచ్చిన పరిమితి మేరకు పొగాకు పండించాలని, అధిక ధరలకు బ్యారన్ లీజు తీసుకోవద్దని నాణ్యమైన పొగాకు పంటను పండించాలన్నారు. కె.వి.కె.శాస్త్రవేత్త ప్రసాదబాబు మాట్లాడుతూ పెసర, మినుము శనగ, కంది పంటల్లో కొత్త వంగడాలున్నాయని అవి పలురకాల వైరస్‌లను , వ్యాధులను తట్టుకునే విధంగా ఉన్నాయన్నారు. ఈకార్యక్రమంలో బోర్డు సిబ్బంది , పొగాకు రైతు సంఘం నాయకులు, పొగాకు రైతులు పాల్గొన్నారు.

## ప్రతి నాలుగు నెలలకు ఒకటి చొప్పున మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** వినియోగదారులు ఈ అవకాశాన్ని సంవత్సరంలో ప్రతి నాలుగు నెలలకు ఒక సారి ఒకటి చొప్పున సంవత్సరంలో మూడు సార్లు వినియోగించుకోవచ్చునని జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటరమణ ఓ ప్రకటనలో తెలిపారు. 29.10.2024 నుండి యధావిధిగా గ్యాస్ బుకింగ్ చేసుకోవచ్చునని తేది. 21.10.2024 నుండి ఈ స్కీము ప్రారంభించబడునని మొదటి ఉచిత సిలిండరును వినియోగదారులు 31.10.2024 నుండి 31.03.2025 లోపు ఎప్పుడైనా పొందుటకు అవకాశం కలదని రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్న సబ్సిడీని అయిదు నెలల కాలంలో అనగా 31.03.2025 లోపు వినియోగించుకోవచ్చునని ఈ స్కీములో మొదటి సిలిండర్ ఈ నెల 31వ తేది నుండి మార్చి 2025 వరకు, రెండోది వచ్చే ఏడాది ఏప్రిల్ 1 నుండి జూలై 31 లోపు బుకింగ్ చేసుకోవాలని మూడోది వచ్చే ఏడాది ఆగస్టు 1నుండి నవంబర్ 31 లోపు పొందాలని ప్రభుత్వం సూచించిందన్నారు. నాలుగు నెలల వ్యవధి ఉన్నందున, సిలిండరు ఖాళీ అయిన అనంతరం నాలుగు నెలలలో ఎప్పుడైన ఒక సారి ఈ ఉచిత సదుపాయాన్ని పొందవచ్చును. వినియోగదారులు ఈ కాల వ్యవధిని గమనించి ఈ అవకాశాన్ని సంతోషంగా వినియోగించుకోవాలిని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం వినియోగదారుల సౌకర్యార్ధం 1967 టోల్ ఫ్రీ నెంబర్‌ను ఏర్పాటు చేయడమైందని తెలిపారు.

## ఇసుక రీచుల నందు ఉపాధి కల్పించి వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయండి



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** నెల్లూరు జిల్లా కలెక్టరేట్‌లోని జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జడ్పి సిఈవో మోహన్ రావుకి వినతి పత్రాన్ని న్యాయవాది ఏపి బిసి అడ్వకేట్స్ అసోసియేషన్ జిల్లా కార్యదర్శి ఇర్ల వెంకటరమణయ్య అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాక్ట్ 25 ఆఫ్ 2019 ప్రకారం ఇసుక టెండర్లకు సంబంధిత నామినేషన్ పద్ధతిన బిసి మైనారిటీ ఎస్సీ ఎస్టీల వారికి దామాషా పద్ధతిన 50 శాతం రాయితీ కల్పించి ఇసుక రీచుల నందు ఉపాధి కల్పించి వెనకబడిన వర్గాల వారికి న్యాయం చేయాలని కోరారు. దీనిపై వెంటనే చర్యలు తీసుకుని న్యాయం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది ఆసిఫ్, బహుజన ప్రజా సంఘం నాయకులు వనం రవి, కరిముల్లా, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కిటకిటలాడిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక



**నెల్లూరు అర్బన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** కలెక్టర్ కార్యాలయంలో సోమవారం జరిగే ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా నలుమూలల నుంచి పెద్ద ఎత్తున అర్జీదారులు రావడంతో ఈ పరిష్కార వేదిక 10 గంటలకు మొదలైన పరిష్కార వేదిక మధ్యాహ్నం 3 గంటల వరకు సాగింది. గతంలో ఎన్నడూ లేని విధంగా టోకెన్ సిస్టం పెట్టడంతో అర్జీదారులు తీవ్ర ఇబ్బంది పాలవుతున్నారు. గతంలో ఎప్పుడు లేని తిక్కన ప్రాంగణం మూసి వేయని తలుపులు, అనునిత్యం తలుపులు తీసే ఉంచేవాళ్లు. అర్జీదారులు యధావిధిగా వచ్చి తమ సమస్యలు చెప్పుకొని వెళ్లేవాళ్లు ఇప్పుడు టోకెన్ సిస్టం పెట్టి తలుపులు వేయడంతో బయట పోలీసులు అర్జీదారులపై వీరంగం ప్రవర్తిస్తున్నారు. టోకెన్ సిస్టం పెట్టడం వల్లే అర్జీదారులకు అధికారులకు మధ్య దూరం పెరగడంతో అర్జీదారులకు తీవ్ర ఆలస్యం అయిపోతుంది. దూర ప్రాంతం నుంచి వచ్చిన అర్జీదారులు ఉదయం వస్తే ఇంకా తిరిగి ఇంటికి సాయంత్రం అయిపోతుంది. కలెక్టర్ దీనిపై దృష్టి పెట్టి తీవ్ర ఇబ్బంది పడుతున్న అర్జీదారులపై నిబందనలు తీసివేసి యధావిధిగా సాఫీగా జరిగేటట్లు చూడాలని అర్జీదారులు వాపోయారు.

## ఎస్సీకాలనీపై వివక్షత తగదు



**వింజమూరు, అక్టోబర్ 28ప్రభాతవార్త:** వింజమూరు మండలం కిస్తీపురం పంచాయతీ పరిధిలోని చింతలపాళెం అంబేద్కర్ నగర్ కాలనీ అభివృద్ధిపట్ల వివక్ష చూపడం తగదని కాలనీవాసులు పేర్కొన్నారు. అంబేద్కర్ నగర్ కాలనీవాసులకు కనీస అవసరాలు కూడా పంచాయత ఈసర్పంచ్ కానీ, కార్యదర్శులు కానీ పట్టించుకోవడం లేదన్నారు. కాలనీలో గడిచిన 40సంవత్సరాల నుంచి నివాసాలుంటున్నా ఇంతవరకు సిసిరోడ్లు కానీ, సైడు కాలువలు కానీ వేయలేదన్నారు. జలజీవన్ మిషన్ ద్వారా తాగునీటి వసతి కల్పించలేదన్నారు. కాలనీలోని సమస్యలను అనేక సార్లు గ్రామసభల్లో ప్రభుత్వ అధికారుల దృష్టికి తీసుకెళ్ళినా కొంత మంది రాజకీయ నాయకుల ప్రభావంతో కాలనీకి మంజూరైన సిసిరోడ్లు , తాగునీటి పైపులైను వేయకుండా రాజకీయ నాయకులకు అనుకూలమైన వారికిమాత్రమే ఆయా ప్రాంతాల్లో సిసిరోడ్లు వేసిన చోట మళ్ళీ వేస్తూ వివక్షత చూపుతున్నారన్నారు. సర్పంచ్‌కానీ, కార్యదర్శులకు ఎన్ని సార్లు విన్నవించుకున్నా ప్రయోజనం లేదన్నారు. ప్రస్తుతం వర్షాకాలం వలన వర్షం వస్తే ఆప్రాంతంలో నివసిస్తున్న వారికి రోడ్లు, సైడు కాలువలు లేనందున పడ్డ వర్షపునీరు నివాసాల్లో ఉండాల్సి వస్తుందన్నారు. మురుగునీరు పోయే వసతి లేకపోడడంతో సీజనల్ వచ్చే ప్రమాదం ఉందన్నారు. ఇప్పటికైనా మండల స్థాయి అధికారులు తమ గ్రామానికి వచ్చి విచారించి కనీస మౌళిక వసతుల కల్పనకు చర్యలు తీసుకోవాలని కాలనీవాసులు కోరారు.

## బాధితురాలి కుటుంబాన్ని పరామర్శించిన శేషం

**మర్రిపాడు, అక్టోబరు28ప్రభాతవార్త:** అనంతసాగరం మండలం కొత్తపల్లికి చెందిన ఇంటర్ చదివే ఓ యువతి ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన సంఘటనపై జిల్లా విజిలెన్స్ అండ్‌మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు శేషం సుదర్శన్, డాక్టర్ అంబేద్కర్ సేవా వ్యవస్థాపక అధ్యక్షుడు కొప్పాల రఘు బాధితురాలి కుటుంబాన్ని ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాల లో పరామర్శించారు. ఈసందర్భంగా బాధితులు తెలిపిన వివరాల మేకు అనంతసాగరం మండలం లింగంగుంట కు చెందిన ఓ వివాహితుడు మైనర్ బాలికతో కొంతకాలంగా సన్నిహితంగా ఉండి పెళ్ళి చేసుకుంటానని నమ్మించి మాయమాటలు చెప్పి శారీరకంగా లొంగదీసుకున్నాడని తాము పిలిచిన చోటుకి రాకపోతే బాలికై లైంగిక దాడి చేసిన సమయంలో తీసిన ఫోటోలు, వీడియోలు సామాజిక మాధ్యమాల్లో పెడతానని బెదిరించడంతోపాటు బాలిక చదువుతున్న కళాశాల యాజమాన్యానికి కూడా ఆ వీడియోలు పంపడంతో ఆ బాలిక మనస్థాపానికి గురై నిద్ర మాత్రలు మింగి ఆత్మహత్యాయత్నాఇనికి పాల్పడిందని కుటుంబ సభ్యులు వివరించారు. ఘటన జరిగిన వెంటనే పోలీసు వ్యవస్థ నిందితుడిని అరెస్ట్ చేయడం పట్ల ఆత్మకూరు డియస్పీ , సిఐ గంగాధర్, ఎస్ఐ ,సిబ్బంది వారికి అభినందనలు తెలిపారు. అనంతరం బాలిక కుటుంబానికి , బాధితురాలికి ప్రభుత్వ పరంగా రావాల్సిన సదుపాయాలు, బాలిక చదువుకు సంబంధించిన అంశాలు గురించి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి బాలిక కుటుంబానికి న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చారు.

## నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బాణాసంచా విక్రయాలు
### జరపాలి-కమిషనర్ సూర్యతేజ



నెల్లూరు కార్పొరేషన్,అక్టోబర్ 28,ప్రభాతవార్త: అగ్ని ప్రమాదాలు సంభవించే అవకాశాలు ఉన్నందున నెల్లూరు నగరపాలక సంస్థ నిర్దేశించిన ప్రదేశాల్లో మాత్రమే బాణాసంచా విక్రయాలను జరపాలని కమిషనర్ సూర్యతేజ సోమవారం ఒక ప్రకటనలో తెలియజేశారు.జనసమూహం ఉన్న ప్రదేశాల్లో బాణాసంచా దుకాణాలను ఏర్పాటు చేసి విక్రయాలు జరిపితే కఠిన చర్యలు తీసుకొని,దుకాణాలను తొలగిస్తామని కమిషనర్ హెచ్చరించారు.కింద సూచించిన ఆయా ప్రదేశాల్లో మాత్రమే బాణాసంచా విక్రయాలు జరపాలని కమిషనరఖ్ తెలిపారు.వి.ఆర్.కళాశాల మైదానం,వై.ఎం.సి.ఏ మైదానం,సర్వోదయ కళాశాల మైదానం,ఆర్.ఎస్.ఆర్ హైస్కూల్ మైదానం,ఎస్.వి.జి.ఎస్ కళాశాల మైదానాలలో మాత్రమే బాణాసంచా విక్రయదారుల తమ దుకాణాలను ఏర్పాటు చేసుకొని విక్రయించాలని పేర్కొన్నారు.నగరపాలక సంస్థ సూచించిన అన్ని రక్షణా చర్యలను,నిబంధనలను ఆయా దుకాణాల్లో తప్పనిసరిగా పాటించాలని సూచించారు.అతిక్రమించిన వారి పై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని కమిషనర్ హెచ్చరించారు.

## విత్తన దుకాణాలను తనిఖీ చేసిన ఏడీఏ

**కందుకూరు, అక్టోబర్ 28 ,ప్రభాతవార్త** కందుకూరు పట్టణ పరిధిలోని వివిధ విత్తనాల డీలర్ల షాపులను మండల వ్యవసాయాధికారి వి.రాము ఆధ్వర్యంలో కందుకూరు సహాయ వ్యవసాయ సంచాలకులు పి.అనసూయ తనిఖీలు నిర్వహించారు. ఏడీఏ మాట్లాడుతూ డీలర్లు తప్పనిసరిగా విత్తన నిల్వ పట్టిక(స్టాక్ బోర్డు)లో పంట పేరు, రకం, స్టాక్ నిల్వ మోతాదు, ధర పొందుపరచాలని, ధృవీకరించిన విత్తన కంపెనీలు నుండి మాత్రమే కొనుగోలు చేసుకోవాలని సూచించారు. వచ్చిన స్టాక్ ను ఎప్పటికప్పుడు స్టాక్ రిజిష్టర్‌లో నమోదు చేసుకోవాలని తెలిపారు. రైతులకు తప్పనిసరిగా మొలక శాతం చూపించి అమ్మిన తరువాత రైతుకు రసీదు ఇవ్వాలని తెలియజేశారు. ప్రస్తుతం రైతులకు అందుబాటులో వరిలో అమర, బీజీ, ఆర్ఎన్ఆర్, ఆదిత్య రకాలు, మినుములో పీయు 31 రకం, నువ్వులు వైఎల్ఎం 66, గౌరీ రకాలు అందుబాటులో ఉన్నాయని తెలియజేశారు. డీలర్లందరూ తప్పనిసరిగా విత్తన నియంత్రణ ఉత్తర్వు 1983 ప్రకారం క్రయ విక్రయాలు జరపాలని లేనిచో వారి మీద చట్టప్రకారం తగు చర్యలు తీసుకోబడతాయని ఆదేశించారు.

## సౌత్‌ఇండియా లెవల్ డ్యాన్స్‌పోటీలకు గంగపట్నం లిఖిత ఎంపిక కావడం అభినందనీయం



**కావలి రూరల్, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కావలి పట్టణానికి చెందిన ఆటోడ్రైవర్ గంగపట్నం సురేంద్ర కుమార్తె గంగపట్నం లిఖిత సౌత్‌ఇండియా లెవెల్ కూచిపూడి డ్యాన్స్ పోటీలకు ఎంపిక కావడం అభినందనీయమని పలువురు తెలిపారు. సోమవారం కావలి తుఫాన్‌నగర్‌లోని సంయుక్త నృత్యకళా నిలయంలో విశ్రాంత బ్యాంక్ మేనేజర్ యం.చంద్రశేఖర్, విశ్రాంత అధ్యాపకులు ప్రసాదరావు అభినందన కార్య క్రమం ఏర్పాటుచేసి మాట్లాడారు. అక్టోబర్ 24, 25,26 తేదీల్లో ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయంనందు జరిగిన స్టేట్‌లెవెల్ పోటీలలో కూచిపూడి విభాగంలో మొదటిస్థానంలో సౌత్‌ఇండియాపోటీల్లో నిలిచి సౌత్‌ఇండియాపోటీల్లో విజయం సాధించి కావ లికి మంచిపేరు తీసుకురావాలని కోరారు. లిఖిత మాట్లాడుతూ గత సంవత్సరంల ఇదేరోజుల్లో ఆరోగ్యం బాగలేక చెన్నయ్ అపోలో వైద్యశాలలో వెంటిలేటర్‌మీద వైద్యచికిత్స పొందుతున్నాని తెలిపారు. ఈ సంవత్సరం ఇదే రోజుల్లో సౌత్‌ఇండియా పోటీలకు ఎంపిక కావడం జరిగిందన్నారు. ఈ విజయానికి కారణం ఆరోగ్యం బాగాలేని సమయంలో ఆర్థికసహాయం చేసిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. తన తల్లి దండ్రుల తోపాటు చిన్ననాటి నాట్యగురువు మొత్తంశెట్టి ఉమామహేశ్వరరావు తనకు శిక్షణనివ్వడంతోనే ఈ స్థాయికి చేరుకున్నానన్నారు. అలాగే నేను చదువుకున్న నాగార్జున విశ్వవిద్యాలయంలో నాకు నృత్యశిక్షణ ఇస్తున్న నాట్య గురువు కాశీవిశ్వనాథ్ ప్రోత్సాహంతో పోటీలో విజయం సాధించానని ఆయనకు ధన్యవాదాలు తెలిపారు.

## మంత్రి పొంగూరు నారాయణను కలిసిన ఎమ్మెల్యే దగుమాటి

**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త :** నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో రాష్ట్ర పురపాలక శాఖా మంత్రి పొంగూరు నారాయణను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి సోమవారం కలిశారు. కావలి నియోజకవర్గానికి సంబంధించిన అనేక సమస్యల్ని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు.

## మహమ్మారి క్యాన్సర్‌ని తరిమి కొట్టడమే ఎమ్మెల్యే లక్ష్యం



**విడవలూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** కోవూరు నియోజకవర్గంలో మహమ్మారి క్యాన్సర్ వ్యాధిని తరిమికొట్టడమే కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి లక్ష్యమని టిడిపి నాయకులు సత్తివోలు సత్యం రెడ్డి, బెజవాడ వంశీకృష్ణ రెడ్డి, చెముకుల కృష్ణ చైతన్యలు వెల్లడించారు. క్యాన్సర్ రహిత నెల్లూరు ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి విపిఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత క్యాన్సర్ పరీక్షలు విడవలూరు ప్రభుత్వ వైద్యశాలలో ప్రారంభించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధిని అరికట్టడం ఎమ్మెల్యే లక్ష్యంలో భాగంగా మొదటి రోజు రెండు గ్రామ పంచాయితీ ప్రజలకు క్యాన్సర్ పరీక్షలు నిర్వహించారు. ముఖ్యంగా తీర ప్రాంత ప్రజలకు క్యాన్సర్ వ్యాధి సోకే అవకాశాలు ఉన్నాయి. కాబట్టి ప్రతి ఒక్కరూ క్యాన్సర్ నిర్మూలనకు పరీక్షలు చేయించుకుని ఆరోగ్యం కాపాడుకోవాలని కోరారు. నియోజకవర్గంలో ఈ ఉచిత క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నాలుగు మండలాలు పూర్తి చేసుకుని మొదటి రోజుగా మండలంలో ప్రారంభం చేయడంతో వందల సంఖ్యలో ప్రజలు పాల్గొని పరీక్షలు చేయించుకున్నారు. ఈ పరీక్షల్లో క్యాన్సర్ వ్యాధి డాక్టర్ల గుర్తించినట్లయితే ఆ రోగిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి స్విమ్స్ హాస్పిటల్‌కు పంపడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి అడపాల శ్రీధర్ రెడ్డి, చెముకుల శ్రీనివాసులు, పాశం శ్రీహరి రెడ్డి, బెజవాడ గోవర్ధన్ రెడ్డి, అడపాల జనార్దన్ రెడ్డి, తాత బాలకృష్ణ, వి. దిలీప్ కుమార్, డాక్టర్లు అమర్ నాథ్ రెడ్డి, ఇమామ్ భాష, సున్నపు పాపారావు, నాటా విజయ్ కుమార్, రామిశెట్టి వెంకటేశ్వర్లు, ఏపిఎం వెంకమ్మ, చలంచర్ల కామేశ్వరమ్మ, భవాని, అంగన్‌వాడి, ఆశలు సిబ్బందిలు తదితరులు పాల్గొన్నారు.

## నాణ్యమైన విత్తనాలు రైతులకు అందించాలి



**విడవలూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మండల దంపూరు, వావళ్ల గ్రామాలలో ఉన్న వారాహి సొసైటీ, శ్రీ వెంకటేశ్వర సీడ్స్ డిపోలను సోమవారం మండల వ్యవసాయ అధికారి వెంకట కృష్ణయ్య తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డీలర్లు రైతులకు నాణ్యమైన విత్తనాలను అందించాలి అదే విధంగా కొనుగోలు చేసిన రైతుకు రసీదు తప్పనిసరిగా ఇవ్వాలని తెలిపారు. విత్తన నాణ్యతలో లోపం కలిగితే చర్యలు తప్పవు రైతులు కూడా వరి విత్తనాలు కొనుగోలు సమయంలో విత్తన శుద్ధి తెలుసుకోవాలన్నారు.

## స్వంభూలింగేశ్వర స్వామికి పూజలు



**విడవలూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మండల కేంద్రం యలగాలమ్మగుంట మీద వెలసియున్న శ్రీ శాంభవి సహిత స్వంభూలింగేశ్వర స్వామికి సోమవారం విశేష పూజ నిర్వహించారు. స్వామి వారికి ఉదయం తైలాభిషేకం, పాలాభిషేకం పూల అలంకరణ అలంకరించడంతో స్వామి వారి భక్తులకు పరమేశ్వర రూపంలో దర్శనమిచ్చారు. భజన భక్తి మండల వారిచే భక్తి గీతాలు, భక్తులకు మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలకు ఉభయకర్తలుగా ఆలయ సేవకులు వ్యవహరించారు.

## బాధితురాలిని పరామర్శించిన ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్



**ఆత్మకూరు,అక్టోబర్28ప్రభాతవార్త:** చేజర్ల మండలంలో ఓ గిరిజన మహిళ తనను ఒక వ్యక్తి మానసికంగా వేధిస్తుండగా మనస్థానం చెంది ఆత్మహ త్యాయత్నానికి పాల్పడింది.ఆమెను ఐసిడిఎస్ సిబ్బంది , పోలీసులు ఆమెను ఆత్మకూరులోని జిల్లా ప్రభుత్వ వైద్యశాలలో చేర్పించారు. చికిత్స పొందుతున్న ఆమెను జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హేనా సుజన్ సోమవారం ఆమెను పరామర్శించారు. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ చేజర్ల మండలం యనమదలకు చెందిన ఒక గిరిజన మహిళను అదే గ్రామానికి చెందిన మలినేని పెంచలయ్య కొద్దిరోజులుగా మానసికంగా హింసిస్తుండడంతో ఆమె గుళికలు మింగి ఆత్మహత్యకు పాల్పడిందన్నారు. ఆమెను ఐసిడిఎస్ సిబ్బంది, పోలీసులు చికిత్సకై ఆత్మకూరులోని జిల్లా వైద్యశాలలో చేర్పించారన్నారు. ఆమెను అడిగి వివరాలు తెలుసుకున్నామన్నారు. అనంతరం సిడిపిఒ పి.సునీలత, సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, సి.హెచ్.సురేఖ, వన్‌స్టాప్ సెంటర్ కేస్ వర్కర్ జి.సాధన తదితరులు ఆ మహిళకు ఆమె తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇచ్చారు.

## ఉదయగిరి లో మెగా రక్తదాన శిబిరం



**ఉదయగిరి, అక్టోబర్ 28,ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి లోని పోలీస్ స్టేషన్ పరిధిలో దినోత్సవం పురస్కరించుకొని మంగళవారం 29వ తేదీ మెగా రక్త కర్నాటి ఏర్పాటు చేస్తున్నట్లు ఉదయగిరి సీఐ వెంకట్రావు ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్రావు మాట్లాడుతూ అక్టోబర్ నెల లో పోలీసు అమర వీరుల దినోత్సవం పురస్కరించుకొని భారీ బహిరంగ ర్యాలీ నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఆదేశాల మేరకు అక్టోబర్ 29వ తేదీన మంగళవారం ఉదయం 9 గంటల నుండి ఉదయగిరి సర్కిల్ పోలీసు శాఖ ఆధ్వర్యంలో మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు అందుక మండల పరిధిలోని ముకులు రక్త దాన దాతలు భారీగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి సర్కిల్ పోలీస్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రక్తదానం చేయడం అనేది ప్రాణదానంతో సమానం




**కోవూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** రక్తదానం చేయడం అనేది మరొకరికి ప్రాణదానంతో సమానమని, యువత చెడు వాసాలకు లోను కాకుండా ఇటువంటి మంచి కార్యక్రమంలో పాల్గొని రక్తదానం చేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని కమ్యూనిటీ ఆరోగ్య కేంద్రం సూపరింటెండెంట్ డాక్టర్ విజేత అన్నారు. కోవూరులోని తాలూకా కార్యాలయ ప్రాంగణంలో పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా సోమవారం ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో రక్తం అందించిన దాతలకు సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రక్తదానం చేస్తే శరీరం బలహీనపడిపోతుందనే అపోహ ఉందని, అది సరి కాదన్నారు. 18 సంవత్సరాలు దాటిన యువకుడు సంవత్సరానికి 4 పర్యాయాలు రక్తదానం చేయవచ్చని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని ఈ సందర్భంగా ఆమె యువతకు పిలుపునిచ్చారు. ఇటువంటి సంస్మరణ దినోత్సవం సందర్భంగా కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ ప్రత్యేకంగా చొరవ తీసుకుని ఇటువంటి సామాజిక కార్యక్రమం ఏర్పాటు చేయడం పట్ల వారిని ప్రత్యేకంగా అభినందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ వెంకటాచలపతి గౌడ్, డాక్టర్ మైనుద్దీన్, స్టాఫ్ నర్సులు సుమతి, మీనా, ల్యాబ్ టెక్నీషియన్లు మౌలాలి, బాబురావు, సమద్, మాధవి, లత, భార్గవి, శ్రీను, అనూష, మనోజ్, టీడీపీ సీనియర్ నాయకులు బెల్లం కొండ విజయకుమార్, ఇంతా మల్లారెడ్డి, సాధిక్, ఏఎస్సై సత్యనారాయణ, హెడ్ కానిస్టేబుళ్లు, రషీద్, సతీష్, విజయ్, తదితరులు ఉన్నారు.

## నిత్యవసరాల సరుకుల వితరణ



**నెల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త–వైద్యం :** నగరంలోని బాలాజీ నగర్‌లో ఉన్న బలిజ భవనంలో అతి నిరుపేదలైన ఆ సామాజిక వర్గానికి చెందిన పది బలిజ కుటుంబాలకు నిత్యవసర సరుకులను ఆ సంఘ నాయకులు దీపావళి పండుగ సందర్భంగా సోమవారం అందజేశారు. ఆ సంఘ నాయకుడు లక్కాకుల పెంచలయ్య ఆధ్వర్యంలో బలిజ కుటుంబాలకు ఈవీఎస్ గిరి, రావిశెట్టి ప్రసాద్, రావి హనుమంతరావు, లక్కాకుల పెంచలయ్య వారి ఆధ్వర్యంలో ఆర్థికంగా వెనుకబడిన బలిజ కుటుంబాలకు బలిజ భవనంలో భరోసా కార్యక్రమాన్ని నిర్వహించారు. అదేవిధంగా ఈ కార్యక్రమంలో క్యాన్సర్, వెరికోస్, ఇతర వ్యాధులతో ఇబ్బంది పడుతున్న ముగ్గురు మహిళలకు ఒక్కొక్కరికి రూ.6వేలు చొప్పున వారికి ఆర్థిక సహాయం అందించి మరో ఐదు మంది మహిళలకు వారి కుటుంబానికి అవసరమైన ఒక్కో కుటుంబానికి నెల సరుకులు, బియ్యం, చీరలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా డీవీఎస్ గిరి మాట్లాడుతూ గత కొన్ని నెలలుగా ఆర్థికంగా వైద్య పరంగా ఇబ్బందులు పడుతున్న బలిజ కుటుంబాలను గుర్తించి వారికి ఆర్థికంగా సహాయం చేస్తున్నామని, వారు ఆర్థికంగా నిలబడేటట్టుగా మరిన్ని కార్యక్రమాలు త్వరలో చేస్తామని వారు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమాలకు ఆర్థికంగా అండగా నిలబడిన బలిజ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బలిజ భవనం సభ్యులు పాల్గొన్నారు.

## లైసెన్స్ లేకుండ బాణాసంచ విక్రయిస్తే కఠినచర్యలు



**బిట్రగుంట, అక్టోబర్28,ప్రభాతవార్త:** లైసెన్స్ లేకుండ దీపావళి పండుగను పురష్కరించుకొని బాణాసంచ విక్రయాలు చేస్తే కఠినచర్యలు తీసు కుంటామని కావలి డిఎస్‌పి శ్రీధర్ హెచ్చరించారు. జిల్లా ఉన్నతాది కారుల ఆదేశాలమేరకు బోగోలు మండలంలోని విశ్వనాధరావుపేట పరిధిలోగల బాణాసంచ గోడౌన్‌ను సోమ వారం ఆయన ఆకస్మికంగ తనిఖీచేశారు. ఇటీవల జరిగిన సంఘటనలను దృష్టిలోవుంచుకొని బాణాసంచ విక్రయాలు నిర్వహిస్తున్న ప్రాంతాలలో అగ్నిప్రమాదాలు సంభవించకుండ తగు జాగ్రత్తలు చేపట్టాలని సూసించారు. ఎవరైన లైసెన్స్ లు లేకుండ విక్రమాలుచేస్తే తమకు సమాచారమందించాలని ప్రజలను కోరారు. ఆయన వెంట బిట్రగుంట ఎస్ఐ భోజ్యా పాల్గొన్నారు.

## టిడిపి సభ్యత్వాలకు మంచి ఆదరణ



**బిట్రగుంట, అక్టోబర్28, ప్రభాతవార్త:** టిడిపి సభ్యత్వాలకు మండలంలో మంచి ఆదరణ కనిపిస్తుందని మండల టిడిపి కన్వీనర్ మాలెపాటి నాగేశ్వంరావు చెప్పారు. మండల టిడిపి కార్యాల యంలో సోమవారం పార్టీ సభ్యత్వ సమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈసందర్బంగ మాట్లాడుతు ప్రమాధబీమాతో కూడుకున్న సభ్యత్వాలకు నాయకు లు,కార్యకర్తలే కాకుండ కొత్తవారు కూడ సభ్యత్వ నమోదుకోసం ఆశక్తికనపరచడం శుభపరిణామన్నారు. ప్రతి రెండు సంవత్సరాలకోసారి జరిగే ఈసభ్యత్వాల నమోదులో లక్షానికిమించి చేయాలని ఆదినాయకత్వసంకల్పంకోసం కృషిచేస్తున్నట్లు తెలిపారు. పలువురు నేతలు కార్యకర్తలు మొబైల్‌యాప్‌ద్వార తమ సభ్యత్వాలను నమోదు చేసుకున్నారు. ఈకార్యక్రమంలో మం డలపార్టీ ప్రధాన కార్యదర్శి ఎల్ సుధీర్‌బాబు,మాజి ఎంపిటిసి చిలకపాటి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## పదవతరగతి విద్యార్దులకు పరీక్షఫీజు వితరణ



**బిట్రగుంట,అక్టోబర్28,ప్రభాతవార్త:** బోగోలు మండలం జువ్వలదిన్నె జిల్లాపరిషత్ ఉన్నతపాఠశాలలో వచ్చే ఏడాది మార్చినెలలో జరిగేపదవతరగతి పరీక్షలకు హాజ రయ్యే 18మంది విద్యార్దులకు 2250రూపాయల ఫీజు మొత్తాన్ని అల్లూరు అంకమ్మగుడి పూజారి కేశవాచా ర్యులుతన తల్లి నారాయణమ్మ జ్ఞాపకార్దంగ చెల్లిం చారు. ఈమొత్తాన్ని ఉన్నతపాఠశాల ప్రధానో పాద్యా యురాలు శివజ్యోతికి అందజేశారు. ఈకార్యక్రమంలో దాతతోపాటు శ్రీకాళహస్తి రాధాకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్యహక్కు చట్టాన్ని రాష్ట్రంలో అమలుచేయాలి

**బిట్రగుంట,అక్టోబర్28,ప్రభాతవార్త:** ప్రజలకు మెరుగైన,నాణ్యమైన వైద్యాన్ని అందించేందుకు ఆరోగ్యహక్కు చట్టాన్ని రాష్ట్రంలో అమలుచేయాలనిప్రజారోగ్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ మేకల వెంకటరమణయ్య ఇజ్ఞప్తిచేశారు. ఈమేరకు ప్రజారోగ్యవేదిక ఆద్వర్యంలో రాష్ట్ర వైద్య,ఆరోగ్యశాఖామంత్రి హర్షకుమార్‌కు వినతిపత్రాన్న అందజేయడం జరిగిందన్నారు. దశాబ్దకాలంగ ప్రజారోగ్యవేదిక ఆద్వర్యంలో విద్య, ఆరోగ్యం, పరిశుభ్రత,వ్యాధులు,సంరక్షణపై దృష్టిసారించి ఆరోగ్య శిబిరాలు,సెమినార్లు, మేధావులు, ప్రజాసంఘాలు రాజకీయపార్టీలతో చర్చించి ఈచట్టంపై ముసాయిదాను తయారుచేయడం జరిగిందని దీనిని అమలు చేయలని వారు కోరారు. ఆరోగ్యహక్కుచట్టం అమలైతే ప్రజలకు నాణ్యమైన ఆరోగ్యసంరక్షణతోపాటు ప్రభుత్వం జవాబుదారీతనం వంటి హక్కులు కలుగుతాయన్నారు. కావున ఈచట్టం అమలుచేస్తే ప్రజారోగ్య వేదిక సహాయసహకారాలు పూర్తిస్థాయిలో అమలుచేసేటపుడు అందించడం జరుగుతుందన్నారు. దీనిపై సహృదయంతో ప్రజలకు మేలుచేస్తారని ఆశిస్తున్నట్లు ఆయన కోరారు.

## ఉయ్యాలలో పడుకోబెట్టిన బాబు మాయంటు టౌన్ స్టేషన్‌లో ఫిర్యాదు



**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త :** కావలి పట్టణ వెంగళరావునగర్‌లో ఉయ్యాలలో పడుకోబెట్టిన సంవత్సరం మూడు నెలల వయసు కల్గిన తేజ అనే బాబును గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. బాబును వాళ్ల అమ్మ పల్లపు రాజేశ్వరి ఉయ్యాలలో పడుకోబెట్టి స్నానానికి వెళ్లగా మధ్యాహ్నం 2.30 గంటల సమయంలో వచ్చి చూడగా బాబు లేకపోవడంతో ఆమె కంగారుపడ్డారు. సోమవారం టు టౌన్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

## ఒకేషనల్ కోర్సులపై అవగాహన పెంచుకోవాలి



**కోవూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** విద్యార్థి జీవితంలో పదవ తరగతి అనేది ఒక పునాది వంటిదని, ఈ దశలోనే వారు భవిష్యత్తులో ఏయే రంగాలపై దృష్టి పెట్టవలసి వస్తుందో దానిని ఎంచుకుని దానిని సాధించే దిశగా విద్యార్థినులు ముందుకు సాగాలని మెల్‌బోర్న్ యూనివర్శిటీ సీఈవో రాక్‌వెల్ షరాఫ్ అన్నారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సోమవారం సాయంత్రం పదవ తరగతి విద్యార్థులకు బ్యూటీషియన్ , ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె విద్యార్థులతో మాట్లాడూ ముఖ్యంగా విద్యార్థులు ఈ దశలోనే బ్యూటీషియన్ లేదా ఫుడ్ ప్రాసెసింగ్ కోర్సులపై అవగాహన చేసుకుని భవిష్యత్తులో తమకు ఏ కోర్సు ఉపయోగపడుతుందో అటువంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ప్రభుత్వం ఉన్నత పాఠశాలల్లో ఇటువంటి కోర్సులు ఏర్పాటు చేసినా దానికి సంబంధించిన ఏ మెటీరియల్‌ను కూడా తమకు ఇవ్వలేదని ఈ సందర్భంగా విద్యార్థినులు మెల్‌బోర్న్ యూనివర్శిటీ సీఈవో రాక్‌వెల్ షరాఫ్ దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా విద్యార్థినులు ప్రస్తుతం సాంకేతిక రంగంలో వస్తున్న నూతన మార్పులపై మరింత అవగాహన చేసుకుని భవిష్యత్తులో తమకు ఏ కోర్సులు ఉపయోగపడతాయో అటువంటి వాటిపై దృష్టి పెట్టాలని వారికి సూచించారు. ప్రస్తుతం ఈ కోర్సులకు సంబంధించి ప్రభుత్వం ఎటువంటి మెటీరియల్ ఇవ్వని విషయాన్ని సంబంధిత శాఖ ఉన్నతాదికారుల దృష్టికి తీసుకెళ్లామన్నారు. ఈ కార్యక్రమంలో ఆమె వెంట సర్వశిక్ష అభియాన్ ఏఎంవో సుధీర్‌బాబు, ఒకేషనల్ కౌన్సిలర్ అనూష, పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయురాలు గీతామాధురి, ఉపాధ్యాయులు నరేష్, రజని, తదితరులు ఉన్నారు.

## రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలి



**కోవూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కోవూరు వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ పరిధిలోని పాటూరు గ్రామంలో ఉన్న సింహపురి ఆగ్రో ఇండస్ట్రీస్, లేగుంట పాడు గ్రామంలోని మిత్రా సీడ్స్ యాజమానులు ఈ సీజన్‌లో రైతులకు నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. పై రెండు గ్రామాల్లో ఉన్న సీడ్స్ ఇండస్ట్రీస్‌ను సోమవారం మండల వ్యవసాయా ధికారిణి ఇందిరావతితో కలిసి ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు విత్తనాలు విక్రయించే ముందు తప్పనిసరిగా మొలకశాతం పరీక్షించి నాణ్యమైన విత్తనాలను మాత్రమే వారికి సరఫరా చేయాలన్నారు. ముఖ్యంగా వత్తనాలు అందించే సమయంలో సంబంధిత సీడ్ ఫ్యాక్టరీకి సంబంధించి విక్రయ బిల్లులు రైతులకు తప్పనిసరిగా ఇవ్వాలన్నారు. అనంతరం ఈరెండు సీడ్స్‌లోని వరి విత్తనాల నమూనాలను మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి సేకరించి మొలకశాతం నిర్ధారణకు ప్రయోగశాలకు పంపడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక రైతులు ఉన్నారు.

## రక్తదానం శిబిరం విజయవంతం-53 యూనిట్లు అందజేత



**కోవూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాలను పురస్కరించుకుని సోమవారం స్థానిక తాలూకా కార్యాలయ ప్రాంగణంలో జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో గూడూరుకు చెందిన వైద్య విధాన పరిషత్ రక్తనిధికి ఈ రక్తాన్ని అందించారు. మొత్తం ఈ శిబిరంలో 55 మందికి పైగా పాల్గొని విజయవంతం చేయడం పట్ల వారం దరినీ కోవూరు సీఐ సుధాకర్‌రెడ్డి, ఎస్సై రంగనాథ్ గౌడ్‌లు ప్రత్యేకంగా అభినందించారు. ఈ శిబిరంలో ఎస్సై రంగనాథ్ గౌడ్ పాల్గొని రక్తదానం చేసి యువతకు స్ఫూర్తిగా నిలిచారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ అధ్యక్షుడు మల్లారెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు పిచ్చిక మధుసూదన్‌రావు, బెల్లంకొండ విజయ కుమార్, సాధిక్, టవికుమార్, తదితరులు ఉన్నారు.

## నూరుశాతం ఇంటి పన్నులు వసూలు కావాలి



**కోవూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పంచాయతీలు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి నూరుశాతం పన్నుల వసూళ్ల ధ్యేయంగా ముందుకు సాగాలని ఈవోపీఆర్డీ శ్రీనివాసులు అన్నారు. కోవూరు మండలం పోతిరెడ్డిపాలెం గ్రామ పంచాయతీ కార్యాలయాన్ని సోమవారం ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం 15వ ఆర్థిక సంఘం నిధులకు సంబంధించి గ్రామ సభలో ఆమోదించి తీర్మానం చేసిన పనులను ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలకు లోబడి చేపట్టేలా తగు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ పంచాయతీకి సంబంధించి 2024-25 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తం ఇంటి పన్నులు 10,31,574 రూపాయలకు గానూ ప్రస్తుతం 4,06,343 రూపాయలు వసూలు చేయడం జరిగిందని ఈ సందర్భంగా ఆయన తెలియజేశారు. ప్రస్తుతం మండలంలోని అన్ని పంచాయతీలకు సంబంధించిన కార్యదర్శులు వారు వసూలు చేసిన ఇంటి పన్నులలో 8 శాతం నిధులను జిల్లా గ్రంథాలయ సంస్థకు జమ చేయాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి ప్రసాద్, బిల్ కలెక్టర్ మురళీకృష్ణ., తదితరులు ఉన్నారు.

## పుట్ట చేను కాలువ అడ్డుకట్టలను తొలగించండి



**కోవూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** పుట్టచేను కాలువకు పూర్తిస్థాయిలో పూడిక తీయించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతూ ఆ కాలువ పరిధిలోని రైతులు సోమవారం గ్రీవెన్స్‌డేలో కోవూరు తహసీల్దార్ నిర్మలానంద బాబాకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ కోవూరులోని దుంపల కాలువ నుంచి చీలి కాలువ అయిన పుట్ట చేను కాలువ ప్రాంతాన్ని కొంత మంది రైతులు అడ్డుకట్ట వేస్తున్నారని, ఈ కారణంగా భారీ వర్షాలు, ఎల్లవలు వచ్చినప్పుడు ఆ పుట్టచేను కాలువ గుండా నీరు పోకుండా కాలువ కట్టలు పొంగి చుట్టుపక్కల రైతులకు ఇబ్బందులు కలుగజేస్తున్నాయన్నారు. దీనిని దృష్టిలో పెట్టుకుని పుట్ట చేను కాలువ, దాని అనుబంధ కాలువల్లోకి ప్రవహిస్తున్న నీరు వేగూరు కాలువలోకి పోయే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని పుట్ట చేను కాలవు పారుదల రైతులు తహసీల్దార్‌కు విన్నవించారు. ఈ విషయాన్ని వెంటనే ఇరిగేషన్ అధికారులతో మాట్లాడతానని రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో రైతులు శేఖర్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి, శ్రీహరి, సురేష్‌రెడ్డి, కల్యాణ్ చక్రవర్తి, ఇంతా మల్లారెడ్డి, తదితరులు ఉన్నారు.

## ప్రతివక్క టిటిపి కార్యకర్త భాద్యతగ తీసుకొని సభ్యత్వ నమోదు చేయించాలి



**కావలి,రూరల్,అక్టోబర్28,ప్రభాతవార్త:** సభ్యత్వ సమోదును ప్రతివక్క టిడిపి కార్యకర్త భాద్యతగ తీసుకొని నమోదు చేయించాలని కావలి పట్టణటిటిపి 38వవార్డు ఇన్‌చార్జ్ బెజవాడ రవీంద్ర తెలిపాడు.కావలి పట్టణంలోని 38వవార్డులో కావలి శాసనసభ్యుడు దగ్గుమాటి వెంకటకృష్ణారెడ్డిఆదేశాల మేరకు టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగ బెజవాడ రవీంద్ర మాట్లాడారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేపడుతున్న అభివృద్ధి,సంక్షేమ కార్యక్రమాలతో మనపార్టీపై ప్రజలకు మరింత నమ్మకం ఏర్పడిందన్నారు.తెదెప ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగ నెరవేరుస్తుందన్నారు.38వవార్డు టిడిపి యువనాయకులు బెజవాడ ప్రసన్నకుమార్ మాట్లాడుతు 100రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే రెండేళ్ళపాటు లక్ష వరకు ప్రమాధభీమ సౌకర్యం వుండేదని కాని ఇపుడు అదే వందతో 5లక్షల వరకుప్రమాదభీమా సౌకర్యం కల్పించారన్నారు.కుటుంభ పెద్దలకు దురదృ ష్టవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగితే వారు పిల్లల చదువులు,ఉద్యోగాలు ఎన్‌టిఆర్ ట్రస్ట్ అందిసు_్తదన్నారు. లక్ష రూపాయలు చెల్లిస్తే శాస్వత సభ్యత్వం వుంటుందన్నారు.ఈకార్యక్రమంలో టిడిపి యువనాయకుల వెంకటేశ్వర్లు,సాయి,వెంకటేష్,హేమంత్,విజయశంకర్,అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## నాగేంద్రస్వామికి 22వేల రూపాయలు ఆర్థికసాయం చేసిన బ్రాహ్మణమహాసంగం



**కావలి, రూరల్, అక్టోబర్28, ప్రభాతవార్త:** కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామంలోని సాయి దేవస్థా నంలో అర్చకులుగ పనిచేస్తున్న నాగేంద్ర స్వామి అర్చకులకు యూరిన్‌కు సంబందించిన సర్జరీ నెల్లూరు తేజ హాస్పిటల్‌నందు జరిగిన సందర్బంగ వారి కుటుంబ సభ్యులకు కావలి బ్రాహ్మణ మహాసంఘం తరపున 22 వేల రూపాయల నగదును గౌరవరంలోని వరి నివాసానికి వెళ్ళి అందించారు.ఈకార్యక్రమంలో అధ్యక్షు లు పివిఎస్ ప్రసాద్,ప్రధానకార్యదర్శి టి శ్రీనివాసులు,వైస్ ప్రసిడెంట్ టి వెంకటేశ్వర్లు,కె శేషగిరి రావు, ప్రాంతీయ కార్యదర్శులు టి రమేష్,స్వయంపాకుల రవికుమార్‌శర్మ,స్టేట్ వైస్ ప్రసిడెంట్ ఎంవిఎస్ రాజేం ద్రకుమార్, కంజ్యూమర్‌ఫోరం స్టేట్ సెక్రటరి తెలికేపల్లి శేషయ్య,ప్రాంతీయ కార్యదర్శి ఎవి శేషగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి సందర్బంగా టపాసు అంగల్లకు లైసెన్సు తప్పనిసరి



**ఉదయగిరి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉదయగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్ వెంకట్రావు తన సిబ్బంది అయిన ఎస్సై కర్నాటి ఇంద్రసేనారెడ్డి ఎస్సై శ్రీనివాసులతో కలిసి ఉదయగిరి మండలంలోని టపాసులు విక్రయించే గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఉదయగిరి తాసిల్దార్ సుభద్ర రౌడీ శాఖా సిబ్బందితో కలిసి జాయింట్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సిఐ వెంకట్రావు మాట్లాడుతు జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు దీపావళి పండుగను పురస్కరించుకొని బాణాసంచా విక్రయించే వారు కచ్చితంగా లైసెన్సు కలిగి ఉండాలని తెలిపారు. అలాగే బాణాసంచా విక్రయించే దుకాణాల వద్ద అగ్నిమాపక శాఖ నుండి అనుమతులు కలిగి తగిన అగ్నిమాపక నిరోధక వ్యవస్థలను తప్పనిసరిగా కలిగి ఉండాలని సూచించారు. ఎవరైనా చట్టాన్ని ఉల్లంఘించి అక్రమంగా బాణాసంచ విక్రయానికి పాల్పడితే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు చేపడతామని కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు టపాసులు విక్రయించాలని ఉపాసులు విక్రయ ప్రదేశాలలో పోలీస్ శాఖ చేసిన సూచనల మేరకు ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉదయగిరి పోలీస్ శాఖ సర్కిల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ఆదేశాలతో ఘాటు రోడ్డుకు మహర్దశ



**ఉదయగిరి, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** శత్రు దుర్భేధ్యం ఉదయగిరి దుర్గం విజయనగర రాజు శ్రీకృష్ణ దేవరాయలు తన పరిపాలన ను సాగించిన నేల ఆధ్యాత్మికంగా ఆయనకు ఆయనే సాటి అలాంటి ప్రాంతాన్ని పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టారు ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్. ఉదయగిరి దుర్గం పరిధిలో వున్న ఆలయాలు, దుర్గం కు మహర్దశ రాబోతుంది. ఇందులో భాగంగా ఎమ్మెల్యే కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఆర్ అండ్ బి డీ ఈ మదన్ కుమార్, ఏ ఈ మస్తాన్ రావు, టీడీపీ మండల కన్వీనర్ బయ్యన్న లు దుర్గం పరిధిలోని ఆలయాలు దుర్గంను పరిశీలించారు. ఉదయగిరి నియోజకవర్గం శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఆదేశాల మేరకు ఉదయగిరి దుర్గం టూరిజం డెవలప్మెంట్ కు విజిట్ చేయడం జరిగిందని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి మన్నేటి వెంకట రెడ్డి తెలిపారు. పూర్తి పరిస్థితులను అధికారులకు వివరించామన్నారు. త్వరలోనే ఉదయగిరి దుర్గం కు మహర్ద: పడుతుందని ఉదయగిరి దుర్గం పర్యాటకం గా క్రొత్త పుంతలు త్రొక్కుబోతుందని తెలియజేసారు. ఈ కార్యక్రమములో పురావస్తు శాఖ అధికారులు, ఓబులురెడ్డి నారాయణ రెడ్డి, గంగాధర్ ,ప్రసాద్, వెంగళరావు, రామ్మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఎంపి వేమిరెడ్డిని కలిసి శుభాకాంక్షలు తెలిపిన వంటేరు



**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిని కేంద్ర ప్రభుత్వం విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి వర్గంలో కమిటీ సభ్యుడుగా నియమించినందుకు కావలి మాజీ ఎమ్మెల్యే వంటేరు వేణుగోపాల్‌రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపి వేమిరెడ్డిని దుశ్శాలువతో సత్కరించి పుష్పగుచ్ఛం వంటేరు అందజేశారు. ఈ సందర్భంగా వంటేరు మాట్లాడారు. ఇప్పటికే పబ్లిక్ అండర్ టేకింగ్స్ కమిటీ, ఫైనాన్స్ కమిటీ సభ్యులుగా వున్న వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి సామర్థ్యం, సేవాగుణంలను గుర్తించి ఇప్పుడు విదేశీ వ్యవహారాల కమిటీ సభ్యుడుగా కేంద్ర ప్రభుత్వం నియమించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. వేమిరెడ్డి మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని కోరారు.

## పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు




**బుచ్చి అక్టోబర్ 28 ప్రభాతవార్త** విద్యార్థులకు మన భారతీయ సంస్కృతి సాంప్రదాయాలను తెలియజేయడంలో ఉపాధ్యాయులు కీలక పాత్ర పోషించాలని నారాయణపురం ( దక్షణమిట్ట) పాఠశాల ఉపాధ్యాయులు డాక్టర్ చీదరాల చెన్నయ్య అన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు ముందస్తు దీపావళి సంబరాలు నిర్వహించారు. మాట్లాడుతు ఆశ్వయుజ బహుళ అమావస్యరోజున దీపావళి పండుగను జరుపుకుం టున్నారని తెఇపారు. మన భారతీయ పురాణాలలో దీపావళి పండుగ గురించి అనేక కథనాలు ప్రచారంలో ఉన్నప్పటికి దీపావళి అంటే దీపాల వరుస అని అన్నారు. టీచర్ తుమ్మల కల్పన మాట్లాడుతు ఈ పండుగా ఆశ్వీయుజ బహుళ త్రయోదశితో ప్రారంభమై కార్తీక శుద్ద విదియ బోగిని హస్తంతో ముగుస్తుందని, ఐదు రోజుల పండుగ అని తెలిపారు. కార్యక్రమంలో భాగంగా పువ్వులు, రంగులతో అలంకరించిన రంగ వల్లులుపై ప్రమిదలతో దీపాలను వెలిగించి ఆ వెలుగులతో ముందస్తు దీపావళి ఆహ్వానం పలికి పండుగను జరుపుకుంటారని తెలిపారు. ఈ సందర్భంగా ఆహుతులకు విద్యార్థులకు ప్రమిదలు, కాకరపూలు, కొవ్వుత్తులు, మిఠాయిలు పంచారు. ఈకార్యక్రమంలో పేరెంట్స్ కమీటి చైర్మన్‌మోర్ల గోవర్ధన్ స్వయం సహాయక గ్రూప్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సిఎంకి 65 లక్షలు అందజేసిన అపస్మా రాష్ట్ర కమీటి



**బుచ్చి అక్టోబర్ 28 ప్రభాతవార్త** అపస్మా రాష్ట్ర కమీటి విజయవాడ వరద బాధితుల సహాయార్థం సేకరించిన 65 లక్షల రూపాయాలు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకి అందజేశారు. ఈకార్యక్రమంలో నెల్లూరు జిల్లా నుండి 30 లక్షల రూపాయాలు అపస్మా నాయకులు సిఎం సహాయనిధికి అందజేశారు. ఈకార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ వైస్ ప్రెసిడెంట్ నేతాజి సుబ్బారెడ్డి, జిల్లా అద్యక్షులు నేలనూతల శ్రీదర్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడ్ని శాలువతో సత్కరించారు. నెల్లూరు నగరకార్యదర్శిరమేష్ రాష్ట్రనాయకులు పాల్గొన్నారు.

## అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే కఠిన చర్యలు



**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** ప్రభుత్వ అనుమతులు లేకుండా టపాసులు అమ్మినా, స్టాక్ పెట్టుకున్నా కఠిన చర్యలు గైకొనడం జరుగుతుందని కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు హెచ్చరికలు చేశారు. కావలి రూరల్ మండలం కొత్తపల్లి గ్రామంలోని ఎస్.కె.బాషా టపాసుల లైసెన్సు గోడౌన్‌ను సోమవారం ఆయన పోలీస్ సిబ్బందితో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మాట్లాడారు. టపాసుల గోడౌన్‌లో ఎటువంటి ప్రమాదం జరగకుండా ముందస్తు జాగ్రత్తలు చేపట్టాలన్నారు. ఈ లైసెన్సుదారుడికి తగు సూచనలు అందజేశారు. అనుమతులు లేకుండా టపాసులు అమ్మితే చట్టపరమైన చర్యలు వుంటాయన్నారు. నిర్దేశించిన ప్రదేశంలో మాత్రమే టపాసుల అమ్మకాలు జరపాలన్నారు. ఏ విధమైన లైసెన్సులు, అనుమతులు లేకుండా నల్లమందు అమ్మడం, రవాణా చేయడం నేరమని హెచ్చరించారు.

## ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు కృషి



**ముత్తుకూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త** ఆదాని కృష్ణపట్నం పోర్టు ఉద్యోగులు, కార్మికుల ఆరోగ్య పరిరక్షణకు కృషి చేస్తుందని ఆధాని కృష్ణపట్నం పోర్టు సిఈవో జగదీష్ పటేల్ పేర్కొన్నారు. సోమవారం ఆదాని కృష్ణపట్నం పోర్టు లాజిస్టిక్స్ వర్క్ షాప్‌లో మెగా వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా సిఈఓ మాట్లాడుతూ పోర్ట్ ఉద్యోగులు, కార్మికులు, ఆరోగ్య పరిరక్షణ కోసం నిరంతరం కృషి చేయడం జరుగుతుందని అందులో భాగంగానే మెగా హెల్త్ క్యాంపులు నిర్వహించి వారి ఆరోగ్య పరిరోణ కోసం చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. హెల్త్ క్యాంపులో నిర్వహించడం వలన వారిలో ఉండే ఆరోగ్య సమస్యలను ముందుగా తెలుసుకొని అవసరమైన చికిత్సలు చేయించుకునేందుకు వీలు కలుగుతుందన్నారు. అలాగే ప్రతి ఒక్కరు తమ తమ ఆరోగ్యంపై తగిన జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ మెగా వైద్య శిబిరం నెల్లూరు అపోలో హాస్పిటల్ ఆదాని మెడికల్ సెంటర్ డాక్టర్ శ్రీవర్ష్, డాక్టర్ వీర రాఘవ ఆధ్వర్యంలో సుమారు 362 మందికి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిఓఓ రాజన్ బాబు, అడ్మిన్ హెడ్ గణేష్ శర్మ, మనీష్ దేవ్, లాజిస్టిక్ హెడ్ శ్రీధర్, వేణుగోపాల్ రెడ్డి, వివేక్ నారాయణ, మధుసూధన్, వేణు, మనోహర్ బాబు, వివిధ విభాగాలు హెచ్ఓడిలు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా వ్యాప్తంగా బాణాసంచా దుకాణాలపై స్పెషల్ డ్రైవ్



**నెల్లూరు క్రైం, అక్టోబర్ 28, ప్రభాతవార్త** జిల్లా ఎస్పి జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలోని అనుమతిలేని బాణసంచా నిల్వలు, దుకాణాలపై పోలీస్ అధికారులు, సిబ్బంది స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. అనుమతులు లేకుండా, నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా టపాసులు నిల్వ ఉంచినా, విక్రయించినా చర్యలు తప్పవని ఈ సందర్భంగా ఎస్పి హెచ్చరించారు. నిర్వాహకులు ప్రభుత్వం సూచించి నియమనిబంధనలు, జాగ్రత్తలు తప్పక పాటించాలని, నిబంధనలు పాటించని వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తప్పవన్నారు. గతంలో ఇతర ప్రదేశాలలో జరిగిన ప్రమాదాలను దృష్టిలో పెట్టుకుని ఎటువంటి ప్రమాదాలకు ఆస్కారం లేకుండా అప్రమత్తంగా ఉండాలని, ఎటువంటి ప్రమాదాలకు తావులేకుండా సరైన భద్రతా ప్రమాణాలు పాటిస్తూ షాప్‌లు ఏర్పాటు చేసుకొని విక్రయించాలని సూచించారు. లైసెన్స్‌లు కలిగిన దుకాణదారులు మాత్రమే బాణసంచా విక్రయాలు చేయాలని, నీరు, ఇసుక, తదితర అగ్ని మాపక సామాగ్రిని తప్పనిసరిగా టపాసుల విక్రయ దుకాణాల్లో సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. జనావాసాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్‌కు, ప్రజల నివాస ప్రాంతాలలో టపాకాయలు విక్రయించరాదని, పట్టణ మండల సుదూర ప్రాంతాలలో మాత్రమే దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారాన్ని గానీ, ఏవైనా అవాంఛనీయ సంఘటనలు జరిగినా, సహాయం అవసరమైనా, అత్యవసర సమయంలో ఫైర్ స్టేషన్‌కు 101, డయల్ 112లకు తెలియజేయాలని సూచించారు.

## ఉద్యోగ సాధన నుండి ఉద్యోగ కల్పన స్థాయికి యువత ఎదగాలి



**నెల్లూరు, అక్టోబరు28 ప్రభాతవార్త-విద్య** దేశంలోని యువత ఉద్యోగాలు సాధించే స్థాయి నుండి ఉద్యోగాలు కల్పించే స్థాయికి ఎదగాలని ఆస్ట్రేలియా దేశంలోని మెల్‌బోర్న్ విశ్వవిద్యాలయం ఛీఫ్ ఎగ్జిక్యూటివ్ అధికారిణి రాఖెల్‌స్టాఫ్ కోరారు. సోమవారం నగరంలోని స్థానిక డికే జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్, ఇంటర్ బోర్డు ప్రాం తీయ పర్యవేక్షణ అధికారి డాక్టర్ ఆదూరు శ్రీనివాసులు అధ్యక్ష్యతన మెల్‌బోర్న్ రోటరీ కెరీర్ ఎడ్యుకేషన్ పై ప్రత్యేక శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆమే ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. వికసితభాతర్, స్వర్ణాంధ్ర 2047 సాధనలో భాగంగా విద్యార్థులు వారి వారి నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని లక్ష్యసాధనలో భాగస్వాములు కాలవాలని పిలుపునిచ్చారు. అనంరతం ఇతర దేశాల్లో ఉన్న విద్య, ఉపాధి అవకాశాలపై విద్యార్థులకు వివరించారు. ఆర్ఐఓ శ్రీనివాసులు మాట్లాడుతు కెరీర్ గైడెన్స్ కార్యక్రమంలో ఉత్తమ ఫలితాలు సాధించే క్రమంలో ఎదురైయ్యే అవరోధాలు , వారిటి ఎదుర్కొ వాల్సిన విధానాలను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని డికే జూని యర్ కళాశాల, కేఏసీ కళాశాలలు ఎంపికై య్యాయన్నారు. దీనిని సఫలీకృతం చేసుకునేందుకు ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్ చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో డివిఈఓ మధుబాబు, షేక్.గౌస్‌బాషా, సురేష్, ప్రతిమా ప్రియదర్శిని, అనూష, పాల్గొన్నారు.

## కరాటే పోటీల్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దగుమాటి



**కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త** కావలి పట్టణంలోని కళ్యాణమండపంలో కరాటే పోటీలను కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి జ్యోతిప్రజ్వలన చేసి ప్రారంభించారు. కరాటే(జూజిట్స్) ఆంధ్రప్రదేశ్ 5వ జూజిట్స్ ఛాంపియన్ షిప్ పోటీలు కళ్యాణ మండపంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. పుస్తకాలకే పిల్లల్ని పరిమితం చేయకుండా కరాటే విద్యను ప్రోత్సహించడం వాళ్ళను చైతన్యం తీసుకురావడం పట్ల తల్లి దండ్రులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు, కొన్నికొన్ని పోటీల వలన మానసిక పరివర్తన, శారీరక దారుఢ్యం పెరుగుతుందన్నారు. పిల్లలు వారిని వారు రక్షించుకునేందుకు కరాటే మంచిదని తెలిపారు. ఎలాంటి ఆయుధం లేకుండా మనసును ఏక్రాగతతో వుంచి చేతినే ఆయుధంగా వాడటం ఈ కరాటే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కావలి నియోజకవర్గ లీగల్ సెల్ కన్వీనర్ గుంటుపల్లి రాజ్‌కుమార్‌చౌదరి, టిడిపి నేతలు కండ్లగుంట మధుబాబునాయుడు, తిరివీధి ప్రసాద్, తటవర్తి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతే లక్ష్యం



**నెల్లూరు కార్పొరేషన్, అక్టోబర్ 28, ప్రభాతవార్త:** మహిళా సాధికారతే లక్ష్యంగా నెల్లూరు పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ(మెప్మా) ఆధ్వర్యంలో స్వయం సహాయక సంఘాల సభ్యులు తయారు చేసిన ఉత్పత్తులను విక్రయించే స్టాళ్లను ప్రజలంతా సందర్శించి, వారిని ప్రోత్సహించాలని నగరపాలక సంస్థ అదనపు కమిషనర్ సోమవారం సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు స్వయం ఉపాధికై వినూత్న ఆలోచనలతో తయారు చేస్తున్న వివిధ రకాల గృహ అవసరమైన ఉత్పత్తులను కొనుగోలు చేసి ప్రజలంతా వారి ఆర్థిక అభ్యున్నతికి సహకరించాలని కోరారు. స్టాళ్లలో ప్రతి ఒక్క ఇంటికీ అవసరమైన అన్ని ఉత్పత్తులు అందుబాటులో ఉన్నాయని అదనపు కమిషనర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ టిపిఆర్ఓ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ముందరపొట్టెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలి



కావలి, అక్టోబరు 28 ప్రభాతవార్త ముందర పొట్టెమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరిపైన వుండాలని, పాడిపంటలు, సుఖ సంతోషాలతో ప్రజలు ఆనందంగా వుండాలని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. కావలి రూరల్ మండలం అన్నగారిపాళెంలోని శ్రీశ్రీశ్రీ ముందర పొట్టెమ్మ తల్లి దేవతా సహిత శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి కుంభాభిషేక మహోత్సవ తిరునాళ్ళ కార్యక్రమంలో సోమవారం ఎమ్మెల్యే దగుమాటి వెంకట కృష్ణారెడ్డి పాల్గొన్నారు. ఆలయానికి విచ్చేసిన ఎమ్మెల్యేకు స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికారు. అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. కావలి డిఎస్పీ పి.శ్రీధర్‌తో కలిసి అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే దగుమాటి స్వయంగా భక్తులకు వడ్డించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. మన ప్రాంతాన్ని నిరంతరం రక్షిస్తున్న అమ్మ ఆశీస్సులతో నియోజకవర్గం అభివృద్ధి వైపు దూసుకుపోతుందన్నారు. తుమ్మలపెంట రోడ్డు కూడా త్వరలో పూర్తవుతుందన్నారు. అన్నగారిపాళెం రోడ్డు నుండి గుడి వరకు సిమెంటు రోడ్డు వేయిస్తానని సంక్రాంతి లోపు పూర్తి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దయతో మన ప్రాంతంలో పరిశ్రమలు రానున్నాయన్నారు. 55 వేల ఉద్యోగాలు మన యువతకు వస్తాయన్నారు. వరుణుడి దయతో చెరువులు కళకళలా డుతున్నాయన్నారు. చెరువుల్లో నీరు తగ్గినా మళ్లీ నీరు అందించే బాధ్యత నేను తీసుకుంటానన్నారు. నిర్భయంగా నార్లు వేసుకోవాలని రైతులకు భరోసా ఇచ్చారు. కావలి రూరల్ మండల అధ్యక్షుడు ఆవుల రామకృష్ణ, ప్రధాన కార్యదర్శి ఉప్పాల వెంకట్రావు, స్థానిక నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ భవనాల నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలి



**ఆత్మకూరు, అక్టోబర్28ప్రభాతవార్త:** ఆత్మకూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ పరిధిలో అర్థాంతరంగా నిలిచిపోయి ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల భవన నిర్మాణాలను త్వరితగతిన పూర్తిచేయాలని ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ బి.హేనాసుజన్ పేర్కొన్నారు. సోమవారం ఆమె స్థానిక ఐసిడిఎస్ కార్యాలయాన్ని సందర్శించారు. సిడిపిఓ పి.సునీలత ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా పిడి మాట్లాడుతూ 15శాతం జిల్లాపరిషత్ నిధులతో నిర్మాణంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల భవనాలను పూర్తిచేయాలని, సొంత అంగన్‌వాడీ కేంద్ర భవనాల్లో న్యూటాయిలెట్స్ ద్వారా మంజూరైన వాటిని త్వరితగతి పూర్తిచేయాలన్నారు. 45 సక్ష్యం అంగన్‌వాడీ కేంద్రాల గురించి ఆసెంటర్ల పరిధిలో న్యూట్రిగార్డెన్స్, రెయిన్ హార్వెస్టింగ్ తదితర అంశాల గురించి సమీక్షించారు. ఆత్మకూరు ప్రాజెక్ట్ పరిధిలో ఎక్కడా బాల్యవివాహాలు జరగకుండా అప్రమత్తంగాఉండాలన్నారు. ఈ విషయమై అన్ని పాఠశాలలు, వివిధ ప్రాంతాల్లో అవగాహనా సదస్సులు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. అనంతరం పలు రికార్డులను , కార్యాలయ నిర్వహణను పరిశీలించారు. ఈకార్యక్రమంలో సిడిపిఓ పి.సునీలత, సూపర్‌వైజర్లు ఎం.రత్నమ్మ, ఎన్.కేశవనారాయణమ్మ, ఎన్.నాగేశ్వరమ్మ, సురేఖ, కార్యాలయ సిబ్బంది మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదును విజయవంతం చేయండి



**నెల్లూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త-వైద్యం** తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ నగరంలోని వార్డు ఇన్‌ఛార్జీలు, అధ్యక్షులు, కార్యదర్శులు, బూత్ కన్వీనర్లతో నారాయణ మెడికల్ కళాశాలలోని క్యాంపు కార్యాలయం నందు మున్సిపల్ శాఖ మంత్రి పొంగూరు నారాయణ నిర్వహించిన సమావేశంలో నెల్లూరు పార్లమెంట్ అధ్యక్షులు షేక్ అబ్దుల్ అజీజ్, డిప్యూటీ, తాళ్ళపాక అనురాధ, విజేత, మామిడాల మధులతో కలిసి టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర యాదవ్ పాల్గొన్నారు. పార్టీ సభ్యత్వ నమోదు వలన చేకూరే ప్రయోజనాలను పార్టీ కార్యకర్తలకు, సానుభూతి పరులకు వివరించాలని రికార్డు స్థాయిలో సభ్యత్వ నమోదు చేయించాలని నగర టీడీపీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు.

## రక్తదాన శిబిరంను ప్రారంభించిన ఎమ్మెల్యే



**కందుకూరు, అక్టోబర్ 28 ,ప్రభాతవార్త** కందుకూరు పట్టణంలోని శ్రీ వెంగమాంబ కళ్యాణ మండపం నందు పోలీసు అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా కందుకూరు సబ్ డివిజన్ పోలీసు వారి ఆధ్వర్యంలో జరుగుతున్న రక్తదాన శిబిరాన్ని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు సోమవారం ప్రారంభించారు. విధి నిర్వహణలో భాగంగా ప్రాణాలు కోల్పోయిన పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ అక్టోబర్ 21 పోలీసు అమరవీరుల దినోత్సవంగా జరుపుకుంటామన్నారు. విధి నిర్వహణలో తమ కుటుంబాలకు సైతం దూరంగా ఉంటూ ప్రజల కోసం పోలీసులు పని చేస్తారని ఎమ్మెల్యే తెలిపారు. విధి నిర్వహణలో ఉన్న పోలీసుల్ని గౌరవించడం మన కర్తవ్యంగా ప్రతి పౌరుడు భావించాలని ఎమ్మెల్యే కోరారు. అన్ని దానాల్లో కన్నా రక్తదానం గొప్పదన్నారు. రక్తదానం చేయడం వల్ల ఆపదలో ఉన్న మరో ప్రాణాన్ని రక్షించే అవకాశం మనకు లభిస్తుందని తెలిపారు. ఇలాంటి గొప్ప కార్యక్రమాన్ని పోలీసు అమరవీరులను స్మరించుకుంటూ ఏర్పాటు చేయడం అభినందనీయమని అన్నారు. రక్తదానం చేసేందుకు ముందుకు వచ్చిన ప్రతి ఒక్కరిని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అభినందించారు. సబ్ డివిజనల్ అధికారి బాల సుబ్రహ్మణ్యం, డివిజన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌లు, ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## 22మంది లబ్ధిదారులకు 17.73లక్షల చెక్కులు పంపిణీ

**అనంతసాగరం, అక్టోబర్28ప్రభాతవార్త:** వివిధరకాల వ్యాధులకు వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్న కుటుంబాలకు సిఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఉదారంగా ఆర్థికసాయం అందించి అండగా ఉంటున్నా మని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. సోమవారం అనంతసాగరం మండల కేంద్రంలో నిర్వహించిన ప్రనత్యేక ప్రజా విజ్ఞాపనల పరిష్కారవేదిక కార్యక్రమంలో ఆత్మకూరు నియోజకరవ్గ పరిధిలోని 6మండలాలకు చెందిన 22 మంది లబ్ధిదారులకు 17.73 లక్షలు విలువైన సిఎం రిలీఫ్ ఫండ్ మంజూరు చెక్కులను మంత్రి చేశారు. ఈసమావేశంలో ఆత్మకూరు ఆర్‌డిఓ పావని, ఎంపిడిఓ




ఐజాక్‌ప్రవీణ్, తహసిల్దార్‌సుధీర్, జిల్లా స్థాయి, మండల స్థాయి అధికా రులు , పలువురు ప్రజా ప్రతినిధులు, స్థానిక నాయకులు బొల్లినేని గిరినా యుడు, మెట్టుకూరు ధనుంజయ్‌రెడ్డి, సునీత, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

## వైభవంగా పార్వతి పరమేశ్వరుల కళ్యాణం





**కోవూరు, అక్టోబర్ 28 ప్రభాతవార్త :** కోవూరులోని గాంధీ పార్కు సెంటర్‌లో వెలసి ఉన్న శ్రీ కామాక్షిదేవి సమేత మల్లికార్జున స్వామి దేవస్థానంలో సోమవారం విశ్రాంత తెలుగు పండితులు బ్రహ్మశ్రీ ఆలూరు శిరోమణి శర్మ , ఆలూరు వెంకట సుబ్బు రమాదేవి 70 వసంతాల శుభవేళ లోక కళ్యాణార్థం పార్వతి పరమేశ్వరుల కళ్యాణ కార్యక్రమాన్ని కడు కమనీయంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రుత్వికులు స్వామివారి కళ్యాణ విశిష్టతను భక్తులకు వివరించారు. ఈ సందర్భంగా బ్రహ్మశ్రీ ఆలూరు శిరోమణి శర్మ దంపతులను రుత్వికులుతో పాటు శ్రీ పంచాక్షరి బ్రాహ్మణ సేవా సంస్థ శ్రీహరి సంకీర్తనాలయం, శ్రీ గాయత్రి శంకర బ్రాహ్మణ నిత్యాన్నదాన సంస్థ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ విశ్వనాథ మణిధర్, తేజా మదలస, రాఘవ కృష్ణ వేదాంత శర్మ, తన్వీ శ్రేష్ఠ, మైపాడు రాజా శర్మ, జానా శ్రీనివాసులు, తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా కళ్యాణ కార్యక్రమంలో పాల్గొన్న అందరికీ ప్రసాద వితరణ కార్యక్రమాన్ని ఘనంగా చేపట్టారు.

## ఘనంగా శ్రీ ముందరపొట్టెమ్మ తల్లి ఉత్సవాలు



**కావలి రూరల్, అక్టోబరు 28 ప్రభాతవార్త** కావలి రూరల్ మండలం అన్నగారి పాళెం సమీపాన వేంచేసి వున్న అమ్ములుగన్న అమ్మ శ్రీ ముందర పొట్టెమ్మ దేవతా సహిత శ్రీ గంగమ్మ తల్లుల కుంభాభిషేక మహోత్సవ ఉత్సవాలు చివరి రోజైన సోమవారం అత్యంత భక్తి శ్రద్దలతో వైభవంగా ముగిశాయి. అమ్మవార్లతో పొంగళ్లు పెట్టి నైవేద్యం సమర్పించారు. తుమ్మలపెంట పంచాయి తీలోని అన్ని గ్రామాలవారిచే అమ్మవార్లకు పూలాలంకరణ నిర్వహిం చా రు. ఉదయం



మహాచండియాగం, శివపార్వతుల కళ్యాణం, కుంభాభిషేకాలు ఘ నంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో అన్నగారిపాలెం, తుమ్మలపెంట పంచాయి తీల ఆలయ కమిటి సభ్యులు, గ్రామాల పెద్దలు, భక్తులు అత్యధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం నెల్లూరు కళాంజలి ఈవెంట్స్ వారిచే గొప్ప సినికచ్చేరి జరిగింది. భక్తులను, ప్రజలను ఈ కాచ్చేరి ఆకట్టుకోవడం జరిగింది. అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఉత్సవాలు చివరి రోజు కావడంతో భక్తులు అధికసంఖ్యలో పాల్గొనడంతో ఆలయ పరిసర ప్రాం తాలు కిక్కిరిసాయి. భక్తులు పొంగళ్ల పెట్టుకుని అమ్మవార్ల మొక్కులు తీర్చుకు న్నారు. ఆలయ కమిటి సభ్యులు భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలుగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఇక్కడ అమ్మవార్లు ఎంతో శక్తివంతమైన, కోరిన కోర్కెలు తీర్చే కల్పతరువులని భక్తులు, ప్రజల నమ్మకం. ఈ ఉత్సవాలకు సుదూరుప్రాంతాలనుంచి పెద్దసంఖ్యలో రావడం విశేషం. కావలి రూరల్ పోలీసు స్టేషన్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ జి.రాజేశ్వరరావు ఆధ్వర్యంలో రూరల్ ఎస్ఐలు తిరుమలరెడ్డి, బాలకృష్ణయ్యలు తమ సిబ్బందితో ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా గట్టిబందోబస్తు ఏర్పాటు చేశారు.

## ఏటిఎం చోరికి యత్నం 8 లక్షలు సేప్



**కోవూరు అక్టోబర్ 28 ప్రభాతవార్త** కోవూరులోని మిని జాతీయ రహదారి ఇనమడుగు సెంటర్‌లో ఉన్న స్టేట్‌బ్యాంకు ఆప్ ఇండియా ఏటిఎంను ఆదివారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తి గ్యాస్ కట్టర్‌తో ఎటిఎంలోని నగదు చోరి యత్నం చేశాడు. అయితే నగదు వున్న వ్యాలెట్ ఓపన్ కాకపోవడంతో అక్కడి నుండి పారిపోయారు. ఈ మేరకు సోమవారం ఎస్‌బిఐ ఏటిఎం అధికారులు ఇచ్చిన సమాచారం మేరకు ఆ ఎటిఎంను సోమవారం రాత్రి కోవూరు సిఐ సుధాకర్‌రెడ్డి ఎస్ఐ రంగనాద్ గౌడ్ పరిశీలించారు. అయితే ఏటిఎంలో ఉన్న 8 లక్షల నగదు చోరికి గురి కాకపోవడం పట్ల ఎస్‌బిఐ అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. సోమవారం రాత్రి క్లూస్ టీం బృందం సభ్యులు ఏటిఎంలోని వేలిముద్రలు స్వీకరించే కార్యక్రమాన్ని చేపట్టారు. ఎటిఎంలోని సిసి కెమెరా ఆదివారం పనిచేయకపోవడం గమనార్హం.

## విత్తన దుకాణాలు తనిఖీ



**కొడవలూరు (విడవలూరు), అక్టోబర్ 28, ప్రభాతవార్త** రైతులకు నాణ్యమైన విత్తనాలు దుకాణ డీలర్లు అమ్మకాలు చేయాలని ఏడిఏఆర్ డి. సుజాత పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలం యల్లయపాలెం పంచాయితీ దాసరిపాలెం, నార్త్ రాజుపాలెం గ్రామాలలో ఉన్న విత్తన దుకాణాలను సోమవారం తనిఖీలు చేసి రికార్డులు పరిశీలించారు. రైతు కొనుగోలు చేసే ప్రతి విత్తన బస్తాకి బిల్లు తప్పనిసరిగా పొందాలి వాటిని భద్రపరుచుకోవాలని సూచించారు. అదే విధంగా మార్కెట్‌లో కెఎన్ఎం 1638, 733, ఆర్ఎన్ఆర్ 15048 రకాలు అందుబాటులో ఉన్నాయని రైతులు తప్పనిసరిగా మొలక కట్టిన తరువాత వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సిహెచ్ శ్రీలక్ష్మి, ఏఈఓ, ఎ. అనూష పాల్గొన్నారు.

## దంపూరులో గ్రామ సభ

**విడవలూరు, అక్టోబర్ 28, ప్రభాతవార్త :** మండలం దంపూరు సచివాలయంలో భూములకు సంబంధించి రీ సర్వే గ్రామ సభ కార్యక్రమం కలెక్టర్ ఆదేశాల మేరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని తహశీల్దార్ చంద్రశేఖర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రైతుల సంబంధించి రీ సర్వేలో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలియపరచాలి. ప్రతి ఒక్కరు గ్రామ సభకు హాజరై సమస్యలను పరిష్కారం చేసు కోవాలని తెలిపారు.